

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

**లోక్‌భవన్‌లో గవర్నర్ ఎట్ హోం**

హాజరైన మంత్రులు, ప్రముఖులు



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 27 | మంగళవారం 27 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3



## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా



# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

- 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం అడుగులు
- సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోంది
- ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు
- సామాజి పెన్షన్లు, 3 సిటిండర్లతో పేదలకు అండ
- రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి
- అమరావతి గణతంత్ర వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్



స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వెల్లడించారు. 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. జీరో పావర్టీ, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ అందించి పేదలకు అండగా ఏపీ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. సేవలను వేగవంతంగా, జీవనాన్ని సులభంగా, పరిపాలనను మరింత తెలివైనదిగా మార్చుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఒక్కటే.. సేవల అందించడం మెరుగుపరచడం, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 ఎల్పీజీ సిలెండర్లను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి పథకం ద్వారా అందిస్తోందని చెప్పారు. రూ.978 కోట్ల నిధులను ప్రధానమంత్రి స్వనిధి కోసం ఖర్చు చేశామని పేర్కొన్నారు. పది సూత్రాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో సామాజిక పెన్షన్లు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు.



## అమరావతిలో వేడుకలు అభినందనీయం

**రాజ్యాంగస్ఫూర్తితో ఏపిలో అభివృద్ధి**

**డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**



## అంబరాన్నింటిన గణతంత్ర వేడుకులు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్శణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్





దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది.

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ



భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.



## విజయవాడ లోక్‌భవన్‌లో ఎట్‌హోం

**అతిథులను ఆహ్వానించిన గవర్నర్**

**చంద్రబాబు, పవన్ కళ్యాణం దంపతులతో హాజరు**

రిపబ్లిక్ డే సందర్భంగా ఏపీ లోక్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అతిథులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సవిత, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్జీలు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

ప్రతి నెలా 63 లక్షల మందికిపైగా ప్రజలకు సామాజిక పెన్షన్లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు గవర్నర్. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అలాగే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. నీటి భద్రత ప్రభుత్వ విధామని చెప్పారు. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి కేంద్రీకరించిందని చెప్పారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై ఇతర రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. అందుకోసం పొలం పిలుస్తోంది, రైతన్న మీ కోసం, తదితర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వివరించారు. నేటి గణతంత్ర వేడుక చరిత్రాత్మకమని అభివర్ణించారు. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రానికి స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. దాంతో రాజధాని నిర్మాణం సైతం ఆగిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలే ? ప్రగతికి నిజమైన శిల్పులని అభివర్ణించారు. ప్రభుత్వ ప్రతి చర్య, ప్రతి సంస్కరణ, ప్రతి సమీక్ష ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ వృద్ధిని పునరుద్ధరించడానికే ఉద్దేశించబడిందని స్పష్టం చేశారు. ఈ ప్రయాణం సులభం కాదు.. దీనికి క్రమశిక్షణ, సహనశక్తి, సామూహిక లక్ష్యంపై అపారమైన విశ్వాసం అవసరమయ్యాయన్నారు. ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని.. సంస్థలు తిరిగి బలపడుతున్నాయని.. ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. పునరుద్ధరణ మార్పు ప్రయాణం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. ఈ దిశను మరింత స్పష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఈ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కార్యాచరణను ఒక స్పష్టమైన దృష్టిలో స్థిరపరిచిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి, బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలనకు పది సూత్రాలు.. పేదరికం లేని సమాజం, యువగళం, జనాభా నిర్వహణ – మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, అగ్రి టెక్, మౌలిక సదుపాయాలు, ఇంధనం, బ్రాండ్ ఏపీ, స్వచ్ఛంధ్ర, స్మార్ట్ గవర్నెన్స్ లక్ష్యాలను జస్టిస్ అబ్దుల్ వివరించారు. ఈ పది మార్గదర్శక సూత్రాల ఆధారంగా సాధించిన పురోగతిని, రాష్ట్ర దిశను, గమ్యాన్ని నిర్వచిస్తున్న విజయాలను ప్రజల ముందుంచడం గర్వకారణమని గవర్నర్ అభివర్ణించారు. అతి త్వరలోనే భారతదేశంలో తొలి క్వాంటం కంప్యూటర్‌ను అమరావతి క్వాంటం వ్యాలీలో ఏర్పాటు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో స్పేస్ సిటీ ఏర్పాటు ద్వారా అంతరిక్ష సాంకేతిక స్టార్టప్‌లు, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణల అగ్రగామి కేంద్రంగా నిలబెడుతున్నామన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కృత్రిమ మేధ , బ్లాక్ చెయిన్ సాంకేతికతలను సమన్వయం చేస్తూ, పాలనలో పారదర్శకతను సామర్థ్యాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. ఆరోగ్య రంగంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ కోసం ఏఐ ఆధారిత వైద్య నిర్ధారణ సేవలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. వాట్సాప్‌లోనే 119 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. సర్టిఫికెట్లు పొందడం, సంక్షేమ పథకాల స్థితిని తెలుసుకోవడం, ఫిర్యాదులు నమోదు చేయటం తదితర అంశాలు ఇప్పుడు క్షణాల్లో సాధ్యమవుతున్నాయన్నారు. ఇప్పుడు పాలన ఒక మెసేజ్ దూరంలోనే ఉందని చమత్కరించారు. భారతదేశంలోనే డ్రోన్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని చెప్పారు. కర్నూలు జిల్లా ఓర్వకల్‌లో 300 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలు.. ఏపీని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

## అమరావతిలో వేడుకలు అభినందనీయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. 'అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు అద్భుతంగా జరిగాయి. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమం భవిష్యత్తు లక్ష్యాలకు అద్దంపట్టింది. నేలపాడు ప్రాంతంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించాయి' అని పేర్కొన్నారు. పవన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి నగరం సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. గణతంత్ర దినోత్సవ వేదిక నుంచి గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశర చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తామని తెలియజేస్తున్నా. రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని మాటిస్తున్నాము' అని పవన్ అన్నారు.

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్

మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

## ఆదర్శ కళా ప్రియ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**కేసముద్రం, జనవరి 26(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనపురం గ్రామంలో సోమవారం ఆదర్శ కళాప్రియ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను యూత్ అధ్యక్షులు దండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషితో నేడు ప్రజలు సమాన హక్కులు కలిగి ఉన్నారని, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి, వారి ఆశయ సాధనకు కృషి చేయాలని దండు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీనాపురం గ్రామ కాలనీ పెద్దమనుషులు, యూత్ అసోసియేషన్ సీనియర్ నాయకులు వేల్పుగొండ ఆనందం, జన్ను కట్టయ్య, అమీనాపురం గ్రామ మాజీ సర్పంచ్ పురం రాజమణి రమేష్, అమీనాపురం మాజీ ఎంపిటిసి అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, గ్రామ పెద్దలు పోకల శ్రీనివాస్, పాయిరాల శరత్ యాదవ్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ఇనుముల కరుణాకర్, నద్దునూరి సారంగం, మంద పగిడిద్ద, బంధు సోములు, గడిపెల్లి యాకయ్య, మంద భాస్కర్, గడిపెల్లి వెంకట్ కన్న, వడ్లకొండ కిషోర్ కుమార్, జన్ను కృష్ణ, కుక్కమూడి సురేష్, పులిపాక పవన్ కుమార్, సింగారపు కుమార్, జన్ను చంటి, హరీష్, కుక్కమూడి బాబు, జన్ను అభిలాష్, దండు నిశాంత్, వేల్పుగొండ రోహిత్, దండు శరత్, జన్ను రాజేందర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ

### ఇంచర్ల గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్



**ములుగు జిల్లా బ్యూరో జనవరి 26( నంది పత్రిక )** ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రాసుకొని నేడు అమలులోకి తెచ్చుకుని మన దేశం లౌకిక సార్వభౌమ సౌభాతృత్వ సమానత్వ స్వేచ్ఛ సర్వసత్తాక గణతంత్ర రాజ్యాంగ ఏర్పడిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు గ్రామ సచివాలయంలో సర్పంచ్ శ్రీ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేసి ఇంతటి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న తత్వవేత్త సింబల్ ఆఫ్ నాలెడ్జిగా ప్రపంచ దేశాలచే నేడుకీర్తించబడుతున్న బాబాసాహెబ్ అంబేద్కర్ ని స్మరించి గ్రామ ప్రజలందరికీ 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీ మామిడి అశోక్ , వార్డు సభ్యులు కొట్టెపాక శ్రీనివాస్ , ఉసికెమల్ల మనోహర్ , జక్కుల నరేందర్ , నక్క రోజా రాణి , ముంజ రజిత ,శానవేణి లావణ్య , గ్రామపంచాయతీ కారోబార్ మరియు సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు అంగన్వాడి టీచర్లు ,ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మరియు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు పుర ప్రముఖులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు అందుకున్న అజ్మీరా. నవీన్






**ములుగు జిల్లా బ్యూరో జనవరి 26( నంది పత్రిక )**జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు అందుకున్న ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా. నవీన్ (సోషల్ వర్కర్) గా ములుగు జిల్లా పరిసర గ్రామాలలోని హెల్త్ క్యాంపులు నిర్వహించి ఎంతోమంది పేదలకు కంటి ఆపరేషన్ తో చూపునిచ్చారు. పేద ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ, సామాజిక సేవా రంగంలో స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా నిలుస్తున్నారు. సేవలో భాగంగా ఇన్స్పరింగ్ లీడర్షిప్ ఇన్ కండక్టింగ్ ఫ్రీ మెడికల్ క్యాంపు& ఐ కేర్ క్యాంప్స్ యాక్రాస్ విలేజ్ అనే విశిష్ట బిరుదుతో జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా గుర్తింపు పొందిన సంస్థ ద్వారా అవార్డును అజ్మీరా. నవీన్ అందుకున్నారు. ఆయన నిబద్ధత కలిగిన సామాజిక కార్యకర్త తన సామాజిక కార్యక్రమాలు, దార్శనిక నాయకత్వం ద్వారా, స్ఫూర్తినిస్తూ ఎందరో మార్గదర్శకులుగా నిలుస్తున్నాడు.

## తెలంగాణ ముదిరాజ్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గా అశోక్ నియామకం

### రాష్ట్ర అధ్యక్షులు శానబోయిన అశోక్ ముదిరాజ్.



**ములుగు జిల్లా హీరో జనవరి 26( నంది పత్రిక )** ములుగు జిల్లా ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ "శ్రమశక్తి" అవార్డు గ్రహీత, మాజీ ఎంపీటీసీ శానబోయిన అశోక్ ముదిరాజ్ పిడి ఎస్ యు ,సీఐటీయూ, ఆర్గనైజేషన్ లో సోషల్ వర్కర్ గా, కార్మిక సంఘాల నాయకునిగా, రాష్ట్ర స్థాయిలో పనిచేసిన ఉద్యమ నాయకులు రాష్ట్రంలో మంచి పరిచయాలు పేరు ప్రఖ్యాతులుగల నాయకుడు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడంతో ముదిరాజ్ లు రాష్ట్రం లో బిసి కులాల లో అత్యధిక జనాభా కలిగిన కులం,రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ లను రాజకీయం గా,ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయాలని కృత నిశ్చయం తో ఉన్నందున.. ముదిరాజ్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గా శానబోయిన అశోక్ ముదిరాజ్ ను నియమిస్తూ,ఈ సందర్భంగా ఉత్తర్వులు ప్రకటించారు ఈ కార్యక్రమంలో. సామాజిక న్యాయవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ల రాజన్న పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.






**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 26, ( నంది పత్రిక ):**భారత గణతంత్ర దినోత్సవాన్నిపురస్కరించుకుని ములుగు కలెక్టరేట్ ఆవరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారాతెలియజేశారు. ఈ వేడుకలో ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, అసిస్టెంట్ కలెక్టర్లు, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు.

## మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు

- గద్దల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన
- కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో జనవరి 26( నంది పత్రిక )** ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్కసారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ (మారి ట్రైబస్) ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన "హాకా" నృత్యాన్ని వారు ప్రదర్శించారు.హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలోముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణన్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు.అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు.సమ్మక్కసారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వనరుల కేంద్రంలో జెండావిష్కరించిన ఎంఈఓ



**కేసముద్రం, జనవరి 26(నంది పత్రిక):**భారతదేశ 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కేసముద్రం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి, వందేమాతరం సామూహిక గీతాలాపన చేసిన అనంతరం జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వెన్ను భిక్షపతి, ఐ.ఇ.ఆర్.పి. పత్తిపాక ఉపేందర్, సి.ఆర్.పి.లు సుల్తానా, పద్మ, సరిత, నాగవాణి, స్వాతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవుసింగ్, ఉపాధ్యాయులు అనిత, ప్రణీత, మేరీ, జ్యోతిశ్రీ, వెన్నెల, మెసెంజర్ భిక్షపతి, అంగన్ వాడీ సిబ్బంది లలిత, లావణ్య పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితురాలతో మేడారంలో- మంత్రి సీతక్క

### పాఠశాల మిత్రులతో గతం గుర్తు చేస్తూ ఉల్లాసంగా గడిపిన మంత్రి సీతక్క



**ములుగు, జిల్లా బ్యూరో,జనవరి 26:( నంది పత్రిక)**ములుగు బాలికల పాఠశాల, అలాగే ములుగులోని హాస్టల్‌లో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులను మంత్రి సీతక్క మేడారంలో ఆత్మీయంగా కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, స్నేహితులతో కలిసి ఆనందంగా గడిపిన క్షణాలు అక్కడి వారిని ఆకట్టుకున్నాయి. మేడారం సందర్శన సందర్భంగా తన పాఠశాల రోజుల స్నేహితులు ఒక్కచోట చేరడంతో వాతావరణం ఉత్సాహంగా మారింది. చదువు రోజుల జ్ఞాపకాలు, అప్పటి అనుభవాలను పరస్పరం పంచుకుంటూ స్నేహబంధాన్ని మరింత బలపరుచుకున్నారు.ఈ సందర్భంగా మేడారంలోని సెల్ఫీ పాయింట్ల వద్ద స్నేహితురాళ్లతో కలిసి ఫోటోలు దిగిన మంత్రి సీతక్క, ఆ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. హోదా, పదవిని మరిచి స్నేహితులతో సహజంగా కలిసిపోయిన మంత్రి తీరు అందరి మనసులను దోచుకుంది. చిన్ననాటి స్నేహానికి ఇప్పటికీ అదే విలువ ఉందని, జీవితంలో స్నేహబంధాలు ఎప్పటికీ ప్రత్యేకమేనని మంత్రి సీతక్క ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కావ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు,వృద్ధులకు అన్నదానం.

**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 26 ( నంది పత్రిక )** ములుగు జిల్లా కేంద్రంలోని రామాలయం ఆలయ ప్రాంగణంలో వికలాంగు లకు,వృద్ధుల కుగుడెల్లి కావ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గూడెల్లి కావ్య ఫౌండేషన్ చైర్మన్ గుడెల్లి కేతమ్మఓదెలు మాట్లాడుతూ మా కూతురి పేరుమీద ఏర్పాటుచేసిన కావ్యాఫౌండేషన్ వికలాంగులు మరియు వృద్ధులుఈ అన్నదానంను ప్రతిసోమ, మంగళ వారములను సద్వినియోగం చేసుకోగలరని ఓదెలు అన్నారు .ఇవాళ జరిగిన వికలాంగుల వృద్ధుల అన్నదానంను విజయవంతం చేసిన దాతలకు ధన్యవాదాలు. తెలిపారు



# సైనికుల త్యాగాల వల్లే ప్రజలు స్వేచ్ఛగా,సురక్షితంగా జీవిస్తున్నారు.







## దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో సేవలకు సెల్యూట్ కొట్టాల్సిందే. మాజీ సైనికుల మధ్య గణతంత్ర వేడుకలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి.

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 26 ( నంది పత్రిక ).** దేశంలో సైనికుల త్యాగాల వల్ల ప్రజలు స్వేచ్ఛగా,సురక్షితంగా జీవిస్తున్నారని,దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో వారు చేస్తున్న సేవలకు సెల్యూట్ కొట్టాల్సిందే అని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా జాతీయ జెండాకు వందనం గావించి, హాజరైన మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు , ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ సైనికుల మధ్య గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడం తనకు ఎంతో గర్వంగా, అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూమా బ్రహ్మనందరెడ్డి మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం కుటుంబాలను సైతం పక్కనపెట్టి తమ ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో సేవలందిస్తున్న సైనికుల త్యాగాల వల్లే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛగా, సురక్షితంగా జీవించగలుగుతున్నారని అన్నారు. పొరుగు దేశాల కుట్రల మధ్య కూడా దేశాన్ని కాపాడుతున్న సైనికులకు గౌరవం ఇవ్వడం ప్రతి పౌరుని బాధ్యత అని స్పష్టం చేశారు.మాజీ సైనికుల సంక్షేమానికి అవసరమైన ప్రభుత్వ సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా చూసే బాధ్యత తమదేనని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం నంద్యాల జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి గారిని ఘనంగా సన్మానించారు.




# ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు ప్రశంశాపత్రం



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 26:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ కు ప్రశంసా పత్రం లభించింది. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్, జిల్లా ఎస్పీల సమక్షంలో బండి ఆత్మకూరు గ్రూపు దేవస్థానముల కార్యనిర్వాహణ అధికారిగా పనిచేస్తున్న ఏ నాగప్రసాద్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. బండి ఆత్మకూర్ ఓంకార దేవస్థానం ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అర్చకులు మండల స్థాయి అధికారులు ఈవో నాగప్రసాద్ ను అభినందించారు.

# ఉత్తమ అసిస్టెంట్ ఇంజనీర్ గా వెంకటరాముడు



**బండి ఆత్మకూరు నందిపత్రిక జనవరి 26:** పంచాయతీరాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న వెంకటరాముడు ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 77వ జాతీయ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్ ల సమక్షంలో వెంకట్రాముడు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీరింగ్ గా పని చేస్తున్న వెంకటరాముడు విధి నిర్వహణలో సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. బండి ఆత్మకూరు మండలం తో పాటు మహానంది మండలానికి ఇన్చార్జిగా కూడా పనిచేస్తున్నారు. మండలంలోని గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమళ్ల కుంట చెంచుగూడెం ను జిల్లా కలెక్టర్ రాజకుమారి గ నియా దత్తత తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు గూడెం లో జరిగే అభివృద్ధి పనులలో ఏఈ వెంకట్ రాముడు పాలుపంచుకున్నారు. ప్రత్యేకంగా బండి ఆత్మకూరులోని వంతెన పై ఇరువైపులా రింగ్ వాల్ ఏర్పాటు లో కూడా కలెక్టర్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వెంకట్రాముడు ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీకి చెందిన వివిధ నాయకులు కార్యకర్తలు ఏఈ అభినందించారు.

# ఘనంగా 77 వ ఘన తంత్ర దినోత్సవ వేడుకలు.





## ఊరు వాడా రెప రెప లాడిన మువ్వన్నెల జెండా.

**బేతంచెర్ల జనవరి 26 ( నందిపత్రిక ).** 77 వ ఘన తంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని బేతంచెర్ల పట్టణము మరియు గ్రామాలలో పండుగ వాతావరణం లాగా రంగ వల్లులు వేసి త్రివర్ణ పతాకంను అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా, వైద్యాలయాల దగ్గర,తహసీల్దార్, ఎంపీడీఓ, నగర పంచాయితీ, సచివాలయల, ప్రభుత్వ కార్యాలయాల దగ్గర, అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి 77వ గనతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 వ తారీఖున మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ మన దేశానికి,మనకు సొంత చట్టాలంటు లేవు.ఆ లోటును భర్తీ చేస్తూ, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ నేతృత్వం లోని కమిటి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని రూపొందించింది. 1950 జనవరి 26 న ఈ రాజ్యాంగం అమలులోకి రావడంతో, భారత దేశం సార్వ భౌమ, సామ్యవాద, లౌకిఖ, ప్రజా స్వామ్య, గణ తంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. అందులకై భారతీయులందరూ ఐక్యంగా మెలగాలని, రాజ్యాంగ రక్షణకు కృషి చేయాలని, అసమానతలు రూపు మాపు కొవాలని, మన రాజ్యాంగాన్ని కాపాడు కోవాలని సందేశం ఇచ్చారు. హక్కులు, బాధ్యతలు తెలిపే ఈ 77 వ గణ తంత్ర వేడుకలు నిర్వహించు కొనుచున్నామని అంటూ, ఇది కేవలం ఒక సెలవు దినం మాత్రమే కాదు. ప్రతి భారతీయుడు గర్వంగా తలెత్తుకునే రోజు,ప్రజల కోసం ప్రజల చేత నడుపబడే ప్రజా స్వామ్య వ్యవస్థలో మనమంతా సమానమని ఈ రోజు చాటి చెబుతుంది. మనం భారతీయులం.శాంతి,సహనం, భిన్నత్వంలో ఏకత్వం అనే ఐక్యతతో దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడమే,ఈ గణ తంత్ర దినోత్సవ అసలైన సందేశం. గణ తంత్ర దినోత్సవం మనకు లభించిన హక్కులను, మనం నిర్వహించ వలసిన భాద్యతలను గుర్తు చేసేదే ఈ త్రివర్ణ పతాకం ఎగుర వేయుట అని వక్కనించారు.

# చెంచుగూడెంలను సందర్శించిన డిప్యూటీ ఎంపీడీవో



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 26:** బండి ఆత్మకూరు మండల డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం సోమవారం మండల పరిధిలో ఉన్న నారపురెడ్డి కుంట ఈర్నపాడు గ్రామానికి సమీపంలో ఉన్న నాయుడు చెరువు చెంచుగూడెంలను సందర్శించారు. నాలుగు రోజుల క్రితం రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప గిరిజనులతో వెలుగోడు లో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్టీ కమిషన్ దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా గిరిజన గూడెం సందర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ మేరకు డిప్యూటీ ఎంపీడీవో గిరిజన గూడెంలను సందర్శించారు. నాయిని చెరువులోని చెంచు కాలనీలో సిమెంట్ రోడ్లు, కాలువలు,వీధి దీపాలు కావాలని కోరారు అని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. నారపురెడ్డి కుంటలో విద్యుత్ స్తంభాల ఏర్పాటుతోపాటు సిమెంటు రోడ్లు నిర్మించాలని కోరారు మరుగుదొడ్ల సౌకర్యం కూడా కల్పించాలని తమ పంట పొలాలకు బోర్లు కూడా వేయించాలని కోరడం జరిగిందని ఈ విషయాలను కూడా ఉన్నతాధికారులకు నివేదికను పంపడం జరుగుతుందని డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం వివరించారు.



## భారత రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ఆందరూ కృషి చేయాలి.

### బేతంచెర్ల ప్రజా సంఘాల నాయకులు.



**బేతంచెర్ల జనవరి 26 ( నంది పత్రిక).** 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని ,గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా,బేతంచర్ల పట్టణం ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి, ప్రజాసంఘ నాయకులు పూలమాలలు వేసి,గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం,వారు మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగఫలం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల త్యాగాలను నేటి తరం వారు స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, లెక్చలర్లు, జొల్లు మధు, ఎల్ల రాజు, ఎల్లయ్య,, ఎస్సీ సెల్ అధ్యక్షులు నడ్డి శ్రీనివాసులు, రాయలసీమ మాల మహానాడు అధ్యక్షులు బొల్లి మద్దిలేటి, విలేకరి మద్దిలేటి, నత్తి జయరాజు, బి బాల శేఖర్,పాస్టర్ ప్రసాద్, పి. జగదీష్,ముద్ద వరం నరేష్,ఎల్ఐసి మధు, మహేంద్ర, వినోద్, అధిక సంఖ్యలో యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హైదరాబాద్‌లో చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

చైనా మాంజా కారణంగా మరో విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ఐదేళ్ల బాలిక మాంజా కారణంగా ప్రాణాలు కోల్పోయింది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితో పాటు ఇద్దరు కుమార్తెలు ద్విచక్ర వాహనంపై కూకట్‌పల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వివేకానందనగర్ హైవే వద్ద చైనా మాంజా బాలిక నిష్విక మెడకు చుట్టుకుంది. దాంతో ఆమె కిందపడిపోయింది. తీవ్ర గాయం కావడంతో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చైనా మాంజా సాధారణ నూలు దారం కాదు. ఇది నైలాన్ లేదా సింథటిక్ పదార్థంతో తయారవుతుంది. దానిపై గాజు ముక్కల పొడిని పూస్తారు. ఈ దారం పక్షుల రెక్కలను, మనుషుల నరాలను కోసేంత ప్రమాదకరంగా ఉంటుంది.



## మంత్రాలయం మండలంలో రెపరెపలాడిన జాతీయ జెండా

### ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణలు , నృత్యాలు

**మంత్రాలయం , జనవరి 26,** :- మంత్రాలయం మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రాలయం మండల పరిధిలోని తుంగభద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి భారతమాత , గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు , వేసి , జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వ్యాసరచన ,సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు ఆయన కు పాఠశాల విద్యార్థులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు.అలాగే మంత్రాలయం లోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గిరిజమ్మ , ఎంపిడిఓ నూర్జహాన్ ,బసాపురం గ్రామంలోని పాఠశాలలో గుర్రెడ్డి భీంరెడ్డి , పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భీమయ్య , తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి , పోలీసు స్టేషన్ లో సిఐ రామాంజులు , ఎస్ఐ మల్లికార్జున , వివిధ ప్రభుత్వ , ప్రవేయిట్ పాఠశాలలోని ఉపాధ్యాయులు , ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు భారతమాత , గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ గణతంత్ర వేడుకల్లో వైఎస్సార్ సీపీ మండల ఇన్చార్జ్ విశ్వనాథ రెడ్డి , వైస్ ఎంపిపి పులకుక్క రాఘవేంద్ర , ఎంపిటిసి వెంకటేష్ శెట్టి , కురువ మల్లికార్జున , గోరకల్ కృష్ణ స్వామి , జనార్దన్ రెడ్డి , బాస్కర్ , వివిధ శాఖల అధికారులు , పాల్గొన్నారు.



## అవార్డు గ్రహీతలకు అభినందనలు



**నెల్లూరు జనవరి 26నంది పత్రిక :** మర్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్ జీ.శ్రీనివాసులు,సీ.ఆర్.ఎం.టి కస్తూరయ్య లు విధి నిర్వహణలో విశిష్ట సేవలను గుర్తింపుగా రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి,ఆఫీస్ సిబ్బంది,మండలంలోని ఉపాధ్యాయులు వారి సేవలను ఘనంగా కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు.

## బీఎంసీ ఎన్నికలు.. 12 మంది జెన్-జెడ్ కార్పొరేటర్లు వీరే...

ఇటీవల జరిగిన బృహన్ ముంబై కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికల్లో నగరవాసులు 12 మంది జెన్-జెడ్ కార్పొరేటర్లను ఎన్నుకున్నారు. వారిలో 22 ఏళ్ల కశీష్ పుల్వారియా అతిపిన్న వయస్కురాలు. ఎన్నికైన వారిలో వైద్యులు, డిజైనర్లు, ఎంబీయే చదివిన వారు ఎందరో ఉన్నారు. ఈ యువ కార్పొరేటర్లు సాంకేతికత, నూతన విధానాల ద్వారా తమ వార్డుల సమస్యలను పరిష్కరించాలని ప్రజలు భావిస్తున్నారు. కశీష్ పుల్వారియా 151వ వార్డు (ఎం-వెస్ట్) నుంచి బీజేపీ టికెట్‌పై విజయం సాధించారు. ఆమె మాజీ కార్పొరేటర్ రాజేష్ పుల్వారియా కుమార్తె. కశీష్ ప్రస్తుతం ఎంబీఏ చదువుతున్నారు. 151వ వార్డు బీసీ (మహిళ)కు రిజర్వ్ చేయడంతో ఆమె బీజేపీ నుంచి పోటీ చేశారు. 80వ వార్డు నుండి దిశా యాదవ్ జ్యువెలరీ డిజైనర్. ఆమె సొంతంగా ఒక స్టార్టప్ నడుపుతున్నారు. ఆమె తల్లిదండ్రులు ఇద్దరు మాజీ కార్పొరేటర్లు కావడం విశేషం. 167వ వార్డు నుంచి ఎన్నికైన డాక్టర్ సమన్ అజ్మీ హోమియోపతి వైద్యురాలు.

# పరిపూర్ణ గణతంత్ర రాజ్యం





**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 26 :** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించిన రోజు జనవరి 26. 1947లో స్వాతంత్రం వచ్చినప్పటికీ పరిపాలన 1935 నాటి భారత ప్రభుత్వ చట్ట ప్రకారం జరిగింది. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి రావడంతో భారతదేశ పరిపూర్ణ గణతంత్ర రాజ్యాంగ మారిపోయింది. సందర్భంగా ప్రతి ఏడాది జనవరి 26న ప్రభుత్వ అధికార యంత్రాంగం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ వస్తుంది. ఈ కోవలోనే బండి ఆత్మకూరు మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయంలకు సంబంధించిన అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పండుగ స్థాయిలో వేడుకలను నిర్వహించారు. బండి ఆత్మకూర్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పద్మావతమ్మ పోలీస్ స్టేషన్లో ఎస్సై జగన్మోహన్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గాయత్రి విద్యుత్ ట్రాన్స్కో కార్యాలయంలో ఏఈ కంబగిరి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆబుదుర్ రఫీ , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటరమణ, బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి భావన రెడ్డి నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు దినేష్ బాబు, హేమంత సమీరా,కస్తూరిబా పాఠశాలలో ప్రిన్సిపల్ దాక్షాయని, అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు నాగరాజు, ఖాసీం నాయక్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, తో పాటు ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పలు ప్రైవేటు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అధికారులు చేసిన సేవలకు గుర్తింపుగా జిల్లా స్థాయి అధికారులు ప్రశంస పత్రాలను అందజేశారు. ఎంపీడీవో కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న వెంకటరాముడు, బండి ఆత్మకూర్ దేవాలయాల గ్రూపుల నిర్వహణ అధికారి నాగప్రసాద్ ఎస్ఐ జగన్మోహన్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్ జిల్లా ఎస్పీల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. భోజనం గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులుగా పనిచేస్తున్న రామకృష్ణ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిని ఆయా శాఖలకు చెందిన అధికారులు అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మంత్రాలయం , జనవరి , 26, :-** మండల కేంద్రమైన మంత్రాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రాలయలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల చైర్మన్ మఠ్రి నరసింహులు , ప్రధానోపాధ్యాయులు వితోభరావు , ఎంపిటిసి బోయ వెంకటేష్ , టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు లు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అలాగే మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రాలయం మంచాల సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఆఆయనకు విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉందన్నారు. పావురాలను ఆకాశంలోకి ఎగరవేసి దేశ శాంతి, ఐక్యతకు ప్రతీకగా సందేశం ఇచ్చారు.అలాగే వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మాలపల్లి గ్రామంలోని ఓ పాఠశాలలో జిల్లా ఆధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంత్రాలయం టీడీపీ మండల సెక్రటరీ కమ్మసాలి నరసింహ , మఠ్రి శివకుమార్ , రాజన్న , సిద్దు , భాధవరం చాకలి రాఘవేంద్ర , విద్యార్థులు, ఉపాధ్యాయులు,విద్య కమిటీ చైర్మన్ గ్రామ పెద్దలు



## బెస్ట్ కాంపిటీషన్ అవార్డు అందుకున్న ఎంపీహెచ్ఎస్ మాధవ రాజు



**కర్నూలు నంది పత్రిక.....** 77వ,గణతంత్ర దినోత్సవ సందర్భంగా బెస్ట్ కాంపిటీషన్ అవార్డు ను కమ్యూనిటీ మెడిసిన్ తరుపున ఎం పి హెచ్ ఎస్ మాధవ రాజు కి కర్నూలు మేడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ చిట్టీ నర్సమ్మ మరియు కమ్యూనిటీ మెడిసి ను మేడం చేతుల మీదుగా కమ్యూనిటీ మేడిసన్ విబాగంలో ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకోవడం జరిగింది. ఇందుకుగాను ప్రిన్సిపాల్ మరియు హెచ్. ఓ. డి కి కృతజ్ఞతలు తెలియచేయడం జరుగుతుంది...

## మోడల్ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 . (నంది పత్రిక ):** గణతంత్ర దినోత్సవం వేడుకల్లో హెచ్ ఎమ్ లక్ష్మణ్ నాయక్ జండా ఎగురవేసి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆయనను ఒక వర్గానికే పరిమితం చేయడం దురదృష్టకరమని అణచివేతకు, అసమానతకు గురయ్యే వారందరికోసం పోరాడిన యోదుడని కొనియాడారు. పాఠశాల విద్యార్థులకు రాయమాల్పురం మాజీ సర్పంచ్ చంద్రమౌళీశ్వర రెడ్డి నోటు పుస్తకాలు గిప్ట అందించారు.కారక్రమం అనంతరం పాఠశాల అభివృద్ధికి పాటుపడిన మండల అధ్యక్షులు శెట్టి ప్రభాకర్, బీసీ సెల్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బకాశన్న కి, గోల్డ్ స్మిత్ నంద్యాల రమేష్ కి,కరిమద్దెల నీటి సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి కి సన్మానం చేయడం జరిగినది. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ అనంతలక్ష్మి, సుజాత, ఓబయ్య, సత్యవతమ్మ పాటుగా గ్రామ ప్రజలు, పెద్దలు ఛైర్మెన్ పిడతల శేషు సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.






## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.**

**పాఠశాలల్లో, కార్యాలయాల్లో గ్రామపంచాయతీలో ఈ వేడుకలు నిర్వహించి.**

**జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు.**





**జూపాడు బంగ్లా జనవరి 26( నంది పత్రిక)** మండలంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పథకాన్ని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఎగరవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి.గోపికృష్ణ, పోలీస్ స్టేషన్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, వెలుగు ఆఫీస్ లో ఏపిఎం అంబమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. జెడ్ పి హెచ్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతి గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. 80 బన్నూరు సొసైటీలో, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో డి. గోపికృష్ణ మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజాస్వామ్య సార్వభౌమ సామ్యవాద లౌకిక వ్యవస్థను పునాదులుగా భారతరత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగానే 1950జనవరి 26 గణతంత్ర దేశంగా భారతదేశం అవతరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు నాగన్న, ఆర్ఐ, రెవిన్యూ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుల త్యాగాలు మరువలేనివి

**జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**

**నంద్యాల బ్యూరో, జనవరి 26(నంది పత్రిక):** మన దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహా నుభావాల త్యాగాలు మరువలేనివని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పేర్కొన్నారు. సోమవారం 77, వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ....ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని అటువంటి త్యాగమూర్తులను మనము మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు బాధ్యతగా తమ విధులు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో వినూత్నమైన, ఆదర్శనీయమైన సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. రాబోయే రోజులలో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని మనం చేసే ప్రతి కార్యక్రమం మన భావితరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి రాము నాయక్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ చెరువులో చిక్కుకుపోయిన వారిని కాపాడిన హైడ్రా-డీఆర్ఎఫ్

హైదరాబాద్‌లోని మిరాలం చెరువులో చిక్కుకుపోయిన 9 మందిని హైడ్రా-డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా కాపాడాయి. ఆదివారం అర్ధరాత్రి బోటు ఇంజన్ మొరాయించడంతో చెరువు మధ్యలోనే ఉండిపోయిన ఇంజనీర్లు, కార్మికులను సిబ్బంది ఒడ్డుకు చేర్చారు. పాతబస్తీలోని జూ పార్కు సమీపంలో చోటుచేసుకున్న ఈ ఘటన, తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. వివరాల్లోకి వెళితే... మిరాలం చెరువుపై నిర్మించతలపెట్టిన వంతెన కోసం సాయిల్ టెస్ట్ చేసేందుకు కొంతమంది ఇంజనీర్లు, కార్మికులు ఆదివారం ఉదయం బోటులో చెరువులోకి వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం తిరిగి వస్తుండగా, చీకటి పడే సమయానికి వారు ప్రయాణిస్తున్న బోటు ఇంజన్ ఆగిపోయింది. దాన్ని బాగుచేయడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఒడ్డున ఉన్న మెకానిక్‌కు ఫోన్ చేయగా, బోటు ఒడ్డుకు వస్తేనే బాగుచేయగలనని చెప్పడంతో వారిలో ఆందోళన మొదలైంది.

## రిపబ్లిక్ డే అవార్డు పొందడం పట్ల హర్షం







**మర్రిపాడు జనవరి 26నంది పత్రిక :** రిమ్స్ మెడికల్ కాలేజ్,కడప నందు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న చుంచులూరు గ్రామానికి చెందిన డాక్టర్ వనం.రాజేంద్రప్రసాద్ రిపబ్లిక్ డే సందర్భంగా కడప జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా వార్డు పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## సీపీఐ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజ్యాంగ పీఠిక, రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేసిన సీపీఐ నాయకులు కార్యకర్తలు.**



**బేతంచెర్ల జనవరి 26 ( నందిపత్రిక).** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ ఆధ్వర్యంలో కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాజ్యాంగ పీఠిక, రాజ్యాంగ పరిరక్షణకై భారత పౌరులమైన మేము భారత రాజ్యాంగ పీఠిక ప్రకటించిన ఆశయాలకు బద్దులమై వుంటామని, భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యవ్యవస్థగా నిర్మించేందుకు పూనిక వహిస్తామని, దేశ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ద్వారా సమాన అవకాశాలు పొందేలా కృషి చేస్తామని,కుల, మత, భాషాపరమైన విద్వేషాలకు లోనుకాకుండా సోదరభావం పెంచుకుని దేశ సమైక్యతకు దోహదం చేస్తామని,రాజ్యాంగ పీఠిక ప్రస్తావించిన లక్ష్యాల సాధనకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేస్తున్నాము అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి, తాలూకా తిరుమలేష్, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ప్రదీప్,మధు, ఎల్లకృష్ణ, ఖదీర్, మారుతి, సీపీఐ నాయకులు భాస్కర్, బాలు, గోపి, రాముడు, మదన్ షావలి, రాము,లక్ష్మణ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగమే బహుజనులకు రక్షణ కవచం

**బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్**



**మంత్రాలయం , జనవరి , 26 న్యూస్ ;-** అంబేద్కర్ రాజ్యాంగమే బహుజనులకు రక్షణ కవచంఅని బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు . ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అనేక అవమానాలు, రాజకీయ కుట్రలను ఎదుర్కొన్నప్పటికీ రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి సమానత్వం, హక్కులు, గౌరవం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమైక్య సమితి నియోజకవర్గ అధ్యక్షుడు దేవపుత జడ్పీ హైస్కూల్ హెచ్ఎం వీతోభరావు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నాయక్, వీరేష్, రాజు,బిఎస్ఎస్ నాయకులు బోయ విజేయుడు, నరసింహులు,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గడ్డం హుసేని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో వెలుగోడులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వెలుగోడు, జనవరి 26 (నంది పత్రిక):** సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణంలోని పార్టీ ఆఫీస్ వద్ద గణతంత్ర దినోత్సవం దేశభక్తి వాతావరణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగాఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. ప్రజాస్వామ్యంపై దాడులు పెరుగుతున్న ప్రస్తుత సమాజంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా ఐక్యంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా సయ్యద్ ఫజులుల్లా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం ఎస్డిపిఐ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ కార్యదర్శి తౌసేఫ్, కోశాధికారి మోయిన్, అసెంబ్లీ సభ్యులు ఇంతియాజ్, ఎస్డిపిఐ నాయకులు ఇమ్రాన్, మస్తాన్, అబ్దుల్లా, అలాగే కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.



# నంద్యాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







## పరేడ్ మైదానంలో వైభవంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమైన గణతంత్ర వేడుకలు నంద్యాల పరేడ్ మైదానంలో దేశభక్తి సందడి అలరించిన శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు

**నంద్యాల బ్యూరో, జనవరి 26(నంది పత్రిక):-** సోమవారం ఉదయం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరేడ్ మైదానంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్రీయ సెల్యూట్ స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి పరేడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ప్లాటూన్లు క్రమశిక్షణతో మార్చ్‌పాస్ట్ నిర్వహించాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఉప్పర వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్ కుమార్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ సభ్యులు నరహరి విశ్వనాథ రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, జిల్లా స్థాయి అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లాభివృద్ధిపై గణతంత్ర సందేశం అందించారు. 2025 రబీ సీజన్‌లో సాధారణంగా సాగు చేయాల్సిన 1 లక్షా 73 వేల హెక్టార్లకు గాను, రైతులు ఇప్పటివరకు 1 లక్షా 76 వేల హెక్టార్లలో వివిధ పంటలను సాగు చేశారని తెలిపారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలోని 2,06,052 మంది రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.280 కోట్లను జమ చేసినట్లు పేర్కొన్నారు. 2025 రబీ సీజన్‌లో బ్యాంకుల ద్వారా 1,25,650 మంది రైతులకు రూ.1,920 కోట్ల మేర పంట రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే ఈ ఏడాది అదనంగా 65 వేల హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచగలిగామని అన్నారు. జిల్లాలో 48,250 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగుచేస్తూ 14.27 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నామని, ఈ ఏడాది అదనంగా 9 వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగును విస్తరించినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 7 వేల హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్యం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చేపల ఉత్పత్తి రంగంలో ఈ ఏడాది 40 వేల మెట్రిక్ టన్నుల నుండి 61 వేల మెట్రిక్ టన్నుల వరకు ఉత్పత్తిని పెంచగలిగామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి గత ఖరీఫ్‌లో 5,98,779 ఎకరాలకు సాగునీరు అందించగా, ఈ రబీ సీజన్‌లో 1,92,263 ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వివరించారు. జలజీవన్ మిషన్ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత తాగునీటి సరఫరా కోసం రూ.110 కోట్లతో చేపట్టిన 420 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా జిల్లాలోని 3,14,118 మంది విద్యార్థుల తల్లులు, సంరక్షకుల బ్యాంకు ఖాతాల్లో లబ్ధిని జమ చేసినట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించేందుకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద 58 లక్షల పని దినాల లక్ష్యంతో ఇప్పటివరకు 53.42 లక్షల పని దినాలు కల్పించి రూ.140 కోట్లను వేతనాల రూపంలో చెల్లించినట్లు తెలిపారు. పరిశ్రమల శాఖ ద్వారా రూ.259 కోట్ల పెట్టుబడితో 3,870 సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి 17,601 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా 19,226 మంది గర్భిణీలు, బాలింతలు, 80,832 మంది చిన్నారులకు సంపూర్ణ పోషణ పథకం కింద పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. దీపం పథకం కింద నాలుగు విడతలుగా 12,09,270 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.100.40 కోట్లను నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లావ్యాప్తంగా రూ.825 కోట్లతో 246 రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లాలో ఉపాధి కల్పనలో భాగంగా 60 జాబ్ మేళాలు నిర్వహించి 5,285 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా రూ.108.24 కోట్ల వ్యయంతో 52,475 మందికి శస్త్ర చికిత్సలు అందించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 2,13,630 మందికి ప్రతినెల రూ.92.41 కోట్లను 1వ తేదీన పంపిణీ చేస్తున్నామని తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్ పథకం ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,025 కోట్ల అంచనాతో మంజూరైన 56,957 గృహాల్లో 33,564 గృహాల నిర్మాణం పూర్తయినట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం సెయింట్ జోసెఫ్ ఎయిడెడ్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్, నెరవాడ బీసీ వెల్ఫేర్, గురు రాజా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక నృత్యాలు, గేయాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, డీఆర్ఓ తదితర జిల్లా అధికారులు సందర్శించారు. స్టాళ్లలో జిల్లా ఉద్యానవన శాఖకు మొదటి బహుమతి, డీఆర్‌డీఏకు రెండవ బహుమతి, మెప్మాకు మూడవ బహుమతి లభించాయి. శకటాల ప్రదర్శనలో నంద్యాల మున్సిపాలిటీకి మొదటి బహుమతి, శ్రీశైలం దేవస్థానానికి రెండవ బహుమతి, రోడ్డు రవాణా శాఖకు మూడవ బహుమతి లభించాయి. ఆర్‌డబ్ల్యూఎస్, పీఓఐటీడీఏ శాఖలు కన్సోలేషన్ బహుమతులు పొందాయి.







# మంత్రాలయం మండలంలో రెపరెపలాడిన జాతీయ జెండా

## ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణలు , నృత్యాలు





**మంత్రాలయం , జనవరి . నంది పత్రిక :-** మంత్రాలయం మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రాలయం మండల పరిధిలోని తుంగభద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి భారతమాత , గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు , వేసి , జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వ్యాసరచన ,సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు ఆయన కు పాఠశాల విద్యార్థులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అలాగే మంత్రాలయం లోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గిరిజమ్మ , ఎంపిడిఓ నూర్జహాన్ ,బసాపురం గ్రామంలోని పాఠశాలలో గుర్రెడ్డి భీంరెడ్డి , పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భీమయ్య , తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి , పోలీసు స్టేషన్ లో సిఐ రామాంజులు , ఎస్ఐ మల్లికార్జున , వివిధ ప్రభుత్వ , ప్రవేయిట్ పాఠశాలలోని ఉపాధ్యాయులు , ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు భారతమాత , గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ గణతంత్ర వేడుకల్లో వైఎస్సార్ సీపీ మండల ఇన్చార్జ్ విశ్వనాథ రెడ్డి , వైస్ ఎంపిపి పులకుక్క రాఘవేంద్ర , ఎంపిటిసి వెంకటేష్ శెట్టి , కురువ మల్లికార్జున , గోరకల్ కృష్ణ స్వామి , జనార్దన్ రెడ్డి , బాస్కర్ , వివిధ శాఖల అధికారులు , పాల్గొన్నారు.

## బాల అకాడమి గణతంత్ర దినోత్సవ వేడుకలు





**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 . (నంది పత్రిక ):**బాల అకాడమి విద్యాసంస్థలు నంద్యాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవమును ఘనంగా చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ రవీంద్ర కరస్పాండెంట్ మాధవీలత ముఖ్య అతిధులుగా విచ్చేసి మనమంతా భారతీయులుగా గర్వించదిగిన రోజు. ఈ రోజు మన రాజ్యాంగం అమలులోనికి వచ్చిన రోజు ప్రతిసంవత్సరము 1950, జనవరి 26వ తేదిన గణతంత్ర దినోత్సవమును మనమంతా జరుపుకోవడము జరుగుచున్నది. అని మన రాజ్యంగం యొక్క విశిష్ఠతను, ప్రాముఖ్యతను పిల్లలకు అర్థమయ్యేలా చక్కగా తెలియజేసి, అందరికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు దేశభక్తి పాటలతో, నృత్యాలతో, ఉపన్యాసాలతో తమ దైన శైలితో అందరికి అబ్బురపరిచారు. పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మనసున్న మల్లి నరేంద్రకు అవార్డు

**గ్రామ అభివృద్ధికి చేసిన సేవలకు గాను గుర్తింపు**

**గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మల్లి నరేంద్ర**

**మల్లి నరేంద్రను ప్రశంసించిన తోటి ఉద్యోగస్తులు, గ్రామ నాయకులు, ప్రజలు..**



**నంద్యాల బ్యూరో, జనవరి 26(నంది పత్రిక):-** ఓ పంచాయతీ కార్యదర్శి జిల్లా లోని ఏ గ్రామంలో విధులు నిర్వహించిన బాధ్యతగా విధులు నిర్వహించి గ్రామ ప్రజలు, నాయకులు, పై అధికారుల మన్ననలు పొంది మరింత బాధ్యతగా పనిచేయాలనే సంకల్పం ఆ ఆధికారి నైజం. ఆ పంచాయతీ కార్యదర్శి చేస్తున్న సేవలను గుర్తించిన నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేసింది.. వివరాలలోకి వెళ్తే.. నంద్యాల జిల్లా వెలుగోడు గ్రామపంచాయతీ (గ్రేడ్-2) కార్యదర్శి మల్లి నరేంద్ర ఏ గ్రామంలో విధులు నిర్వహించిన గ్రామ అభివృద్ధి కోసం సేవ చేస్తూ ఉన్నారు. జిల్లా కలెక్టర్ సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మల్లి నరేంద్రకు ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ఆమె చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. అవార్డు అందుకున్న పంచాయతీ కార్యదర్శిని జిల్లా పంచాయతీ అధికారుల తో పాటు డివిజన్, మండల స్థాయి అధికారులు, మండల, గ్రామ నాయకులు, ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా మల్లి నరేంద్ర మాట్లాడుతూ... చేసిన సేవలను గుర్తించిన జిల్లా అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ.. ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు నన్ను మరింత బాధ్యత పెంచిందన్నారు. నీతి నిజాయితీ సేవలు, విధులు చేస్తూ పోతే.. బహుమతులు వాటికి అవే వస్తాయి అన్నారు..

# జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.



**నంద్యాల క్రైం, జనవరి26(నంది పత్రిక):-** 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ కుటుంబ సమేతంగా హాజరై ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం పోలీసు కార్యాలయ సిబ్బందికి మరియు పరిపాలన ఉద్యోగులకు మిఠాయిలు పంచి పెడుతూ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్ర ˇమానికి జిల్లా ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ సురేష్ బాబు, కాళీ చరణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పోరుమామిళ్ల, జనవరి 26 (నంది పత్రిక ):** పోరుమామిళ్ల కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ మార్కారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉత్తమ సేవలందిస్తున్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులు అందజేయడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు. అందులో భాగంగా పోరుమామిళ్ల మండలంలో విద్యారంగంలో ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉపాధ్యాయులకు అవార్డులు లభించాయని చెప్పారు. టేకురుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణిత స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్. జాఫర్‌ను ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసిందని తెలిపారు. అలాగే రంగసముద్రం హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో పనిచేస్తున్న రాచకొండ గురయ్యను కూడా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రభుత్వం గౌరవించిందని పేర్కొన్నారు. వీరిద్దరూ మంచి బోధనతో పేరుగాంచిన ఉపాధ్యాయులని, అటువంటి వారిని గౌరవించడం మన బాధ్యత అని అన్నారు.ఎస్. జాఫర్ కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి అని గుర్తు చేశారు. గత 30 సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులు ఈ కళాశాలలో చదివి దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారని తెలిపారు. అమెరికా వెళ్లిన సమయంలో అక్కడ కూడా ఈ కళాశాలలో చదువుకున్న పలువురు తనను కలిసినట్లు చెప్పారు.అలాగే ఎస్. తస్లీమ్ 2023 బ్యాచ్‌లో చదువు పూర్తి చేసి కరాటేలో నేషనల్ లెవెల్‌లో మూడో స్థానం సాధించి సిల్వర్ పతకం గెలుచుకున్నారని, కే.లో. ఇండియా బ్రాంచ్ నేషనల్ రెఫరీగా ఎంపికయ్యారని తెలిపారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, మన దేశాన్ని అస్థిరపరచేందుకు పాకిస్తాన్ కుట్రలు చేస్తూ మతకలహాలను రెచ్చగొడుతోందని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌కు గట్టి బుద్ధి చెప్పినట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం ఆర్మీ త్రివిధ దళాలు, సరిహద్దు భద్రతా దళాలు అహర్నిశలు కృషి చేస్తున్నాయని ప్రశంసించారు. అన్ని రంగాల్లో భారత్ ముందంజలో ఉందని, ప్రపంచంలో మూడవ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, స్టాఫ్, టీచర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# ఉత్తమ కమిషనర్ గా అవార్డు గ్రహీత డి.హరిప్రసాద్- సన్మానించిన చైర్మన్ చలం రెడ్డి.

## ఉత్తమ సబ్ డివిజన్ గాబేతంచెర్ల.

## ప్రశంశా పత్రంను అందుకున్న బేతంచెర్ల డిఈఈ. మధుసూధన్ రెడ్డి.



**బేతంచెర్ల జనవరి 26 ( నంది పత్రిక ).** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బేతంచెర్ల నగర పంచాయితి కమీషనర్ డి. హరిప్రసాద్ కు ఉత్తమ కమీషనర్ అవార్డు అందుకున్నారు. ఆయనను బేతంచెర్ల నగర పంచాయితి చైర్మన్ సి హెచ్. చలం రెడ్డి, వార్డు కౌన్సిలర్లు ఇబ్రహీం, రామ్ గోపాల్, రామాంజనేయులు, నంద్యాల మదు,ఖాజా,ఎల్లయ్యలు కలిసి శాలువ కప్పి పూలదండ వేసి సన్మానించారు. అలాగే ఉత్తమ విద్యుత్ శాఖ తరపున డోన్ డివిజన్ లో పనిచేస్తున్న అధికారులకు, కాంట్రాక్ట్ కార్మికులకు, సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, వారిచేసిన సేవలకు గుర్తించి విద్యుత్ శాఖ తరపున ప్రశంస పత్రములు అందజేయడం జరిగినది, ఈ సందర్భంగా డోన్ డివిజన్ లో బేతంచర్ల సబ్ డివిజన్ కి ఉత్తమ సబ్ డివిజన్ గా ఎన్నిక కావడం జరిగింది , డివిజన్ అధికారి ఈఈ కమలాకర్ రావు చేతుల మీదుగా సబ్ డివిజన్ అధికారైన డిఈఈ మధుసూదన్ రెడ్డికి అలాగే లైన్ ఇన్స్పెక్టర్ మస్తాన్, లైన్మెన్లు నాగ రాజశేఖర్, రాముడు, ఎనర్జీ అసిస్టెంట్ మాలిక్ భాష, పోల్ టు పోల్ భాస్కరు, బేతంచర్ల సబ్ డివిజన్ తరపున వారి చేసిన సేవలను గుర్తించి ప్రశంస పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా బేతంచల్ల సబ్ డివిజన్ అధికారులు, మరియు కాంట్రాక్ట్ కార్మికులు అందరూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, అభినందనలు తెలియజేసిన వారిలో విద్యుత్ ఎఈలు శివన్న, శ్రీనివాసులు, ఫోర్ మెన్ సురేష్ బాబు, లైన్ ఇన్స్పెక్టర్ నిరంజన్ బాబు, కార్మికులు చిన్న సుబ్బయ్య, రామన్న, సోమన్న తదితరులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# దేశ ఐక్యత, సమగ్రతకు అందరూ కృషి చేయాలి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ



**బద్వేల్ జనవరి 26 నంది పత్రిక )**బద్వేల్ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుప్రజ మాట్లాడుతూ, పరాయి పాలన నుంచి ఎంతో మంది త్యాగధనుల పోరాటాల ఫలితంగా భారతదేశం స్వాతంత్ర్యం సాధించిందని అన్నారు. పటిష్టమైన రాజ్యాంగ రూపకల్పన ద్వారా ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన రోజు 1950 జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. ప్రతి పౌరుడు "నా దేశం నా బాధ్యత" అనే భావనతో దేశాన్ని రక్షించుకోవాలని, దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించుకుని సమానత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలక ˇవర్గం సభ్యులు సెట్టం ప్రతాప్, చిన్నీ సుబ్బారావు, శివశంకర్, కుప్పయ్య, నాగరాజు, హుస్సేనమ్మ, వెంకటసుబ్బయ్య, బొమ్మన ప్రతుషా పాల్గొన్నారు. అలాగే అధికారులు, సిబ్బంది, బీజేపీ నాయకు లు రామసుబ్బారెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా అవార్డ్ కి ఎంపిక అయిన రుద్రవరం ఆదర్శ పాఠశాల.




**రుద్రవరం ప్రతినిధి జనవరి 26 (నంది పత్రిక):** స్వచ్ఛత, హరిత కార్యక్రమాల అమలులో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ను స్వచ్ఛత ఈవం హరిత విద్యాలయం (ఎస్ హెచ్ వి ఆర్( 5 స్టార్ రేటింగ్ లో ఎంపికై ఈ రోజు రిపబ్లిక్ దినోత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ రాజకుమారి ,జెసి శ్రీ కార్తీక్ , ఎస్పీ సునీల్ షారోన్ జిల్లా విద్యాధికారి జనార్ధన్ రెడ్డి,చేతుల మీదుగా జిల్లా స్వచ్ఛత అవార్డును రుద్రవరం ఆదర్శ పాఠశాల అందుకోవడం జరిగింది అని ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, మొక్కల నాటకం, హరితావరణ అభివృద్ధి, నీటి సంరక్షణ వంటి అంశాల్లో నిరంతరం చేపట్టిన కార్యక్రమాలు ఈ గుర్తింపుకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఈ గొప్ప విజయానికి పాఠశాల ప్రిన్సిపాల్ సమర్థవంతమైన నాయకత్వం, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల చురుకైన పాల్గొనడం ముఖ్య భూమిక వహించాయి. "స్వచ్ఛత, హరిత భావనలను విద్యార్థుల్లో నాటడం మా ప్రధాన లక్ష్యం. ఈ జిల్లా అవార్డు పాఠశాల కుటుంబమంతా చేసిన సమిష్టి కృషికి ప్రతిఫలం. భవిష్యత్తులో మరింత మెరుగైన కార్యక్రమాలతో రాష్ట్ర స్థాయిలో కూడా గుర్తింపు సాధించేందుకు కృషి చేస్తాము" అని తెలిపారు. ఈ జిల్లా స్థాయి గుర్తింపు ఇచ్చిన జిల్లా అధికారులు కి సమగ్ర శిక్ష అధికారులకి, మండల కేంద్ర అధికారులు కి, ఉపాధ్యయ బృందం, సిబ్బంది అందరికీ కృషి చేశారు అని అన్నారు. మన రుద్రవరం ఆదర్శ పాఠశాల ప్రతిష్ఠను ఇంకా మరింత పెంచి, ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు, విద్యాశాఖ అధికారులు లక్ష్మి కి, తల్లిదండ్రులుకి, ఉపాధ్యాయ బృందం విద్యార్ధిని, విద్యార్థులు కి,గ్రామ ప్రజలకి, ప్రత్యేక ధన్యవాదములు అభినందనలు తెలిపారు.

# నందికొట్కూర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**మున్సిపాల్టీ లో జెండా ఎగరవేసిన చైర్మన్ సుధాకర్ రెడ్డి.**

**తహసిల్దార్ కార్యాలయం నందు జెండా ఎగరవేసిన ఎమ్మార్వో శ్రీనివాసులు.**

**ఎక్సైజ్ కార్యాలయంలో జెండా ఎగరవేసిన సీఐ రామాంజనేయులు.**




**నందికొట్కూరు జనవరి 26( నంది పత్రిక)** నందికొట్కూరు పట్టణంలో సోమవారం భారత దేశపు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయం మరియు ప్రభుత్వం పాఠశాల మరియు కళాశాలలో భారతీయ మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో గణతంత్రపు దినోత్సవ వేడుకల సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరై జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతమాత ఆంగ్లేయుల దాస్య శృంకాలాలను చెందించుకొని ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవంగా ఊపిరి పీల్చుకుంటే, జనవరి 26న తన రాజ్యాంగాన్ని రూపొందించుకొని సర్వసత్తాక సార్వభౌమ దేశంగా అవతరించిందన్నారు. ఎంతమంది త్యాగతం ఉన్న పోరాట ఫలితంగా సాధించుకున్న దేశంలో ఉత్తమ పౌరులుగా బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ చాంద్ భాషా, రావు ఫ్, లాలు ప్రసాద్, కో ఆప్షన్ మెంబెర్స్ శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ గఫార్,టిడిపి నాయకులు రజిని కుమార్ రెడ్డి, రవీంద్రారెడ్డి, ఈ ఎం సురేంద్ర, డిశెట్టి శ్రీనివాసులు, ప్రాతకోట రమేష్, మున్సిపల్ టిపిఓ రంగస్వామి, మరియు మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు.

# బిఎస్ఎన్ఎల్ లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**భారతదేశంలో తయారు చేయబడిన బిఎస్ఎన్ఎల్ 4జి సేవలను ఆదరించండి.**

**ఎఫ్ టి టి హెచ్ సేవల్లో సరి కొత్త ప్లాన్: బిఎస్ఎన్ఎల్ స్పార్క్.**



**కర్నూలు నంది పత్రిక......** 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బిఎస్ఎన్ఎల్ భవన్ కార్యాలయంలో కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్ మరియు డిప్యూటీ జనరల్ మేనేజర్ కే.రాజేశ్వర రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ మరియు డిప్యూటీ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ దేశ ప్రగతిలో బిఎస్ఎన్ఎల్ సేవలు మరువలేనివని తెలుపుతూ బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. భారతదేశంలో తయారు చేయబడిన 4జి సేవలను ఎటువంటి సెక్యూరిటీ పరమైన సమస్యలు లేకుండా, నమ్మకంగా, అతి తక్కువ ధరల్లో అందిస్తున్న 4జి సేవలను ఆదరించమని ప్రజలను కోరారు.

**ఎఫ్ టి టి హెచ్ సర్వీసులలో సరికొత్త అద్భుత ప్లాన్** బిఎస్ఎన్ఎల్ స్పార్క్"ప్లాన్ ద్వారా నెలకు కేవలం రూ. 399 ల కే హై స్పీడ్ 50 ఎంబీపీఎస్ తో అపరిమిత ఇంటర్నెట్ మరియు అపరిమితమైన వాయిస్ కాలింగ్ సౌకర్యాలను సంవత్సరం పాటు పొందవచ్చు. సంవత్సరం తర్వాత ఈ ప్లాను 449 రూపాయలకు మారుతుందనీ, ఈ సౌకర్యాన్ని కొత్తగా కనెక్షన్ తీసుకునేవారు లేదా ఇదివరకు వివిధ కారణాల వల్ల డిస్కనెక్ట్ అయినవారు రీకనెక్షన్ తీసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా టెలికాం రీ క్రియేషన్ క్లబ్ సెక్రటరీ ఎన్ .విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల పోటీలలో విజేతలకు బహుమతులను డీజీఎం మరియు ఏజీఎంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ , ఏజీఎంలు , ఎస్ డి ఈ లు మరియు ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నేల జెండా

**-ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం**





**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో, గ్రామాలలోని సచివాలయాల వద్ద సోమవారం మువ్వన్నేల జెండా రెపరెపలాడింది. పోలీసు స్టేసన్ నందు ఎస్ఐ జయశేఖర్, తహసీల్దార్ కార్యాలయం నందు డీప్యూటీ తహసీల్దార్ అరుణ, ఎంపీడీఓ కార్యాలయం నందు ఎంపీడీఓ మేరి, వెలుగు కార్యాలయం నందు ఏపీఎం పుల్లయ్య, ఎంఈఓ కార్యాలయం నందు ఎంఈఓ నాగరాజు, వైద్యశాలనందు వైద్యురాలు దీపానాగవేణి జాతీయ పథాకాన్ని ఎగురవేసి 77.వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. అదేవిధంగా కేజీబీవీ పాఠశాల నందు ప్రిన్సిపాల్ క్రిష్ణబాయి, ఎంపీపీ కుసుమలత, జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ కార్యాలయం నందు చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, సీఈఓ శ్రీరాములు, శ్రీరాజరాజేశ్వరి హైస్కూల్ నందు కరస్పాండెంట్ పురుషోత్తం రెడ్డి, సరస్వతీ విద్యామందిర్ నందు కరస్పాండెంట్ మల్లయ్య, గోకవరం హైస్కూల్లందు హెచ్ఎం సుబ్బరాయుడు, సర్పంచు మారెన్నలు మువ్వన్నేల జెండాను ఎగురవేశారు. కేజీబీవీ పాఠశాలనందు విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకడు లోకేశ్వరరెడ్డి అన్నారు.

# కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్లో అంగరంగ వైభవంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**ఆకట్టుకున్న వివిధ శాఖల అభివృద్ధి శకటాలు, స్టాల్స్.**

**అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు.**

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 26 నంది పత్రిక** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్స్ లో సోమవారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పెరేడ్ కమాండర్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్మడ్ రిజర్వు, సివిల్ మెన్, ట్రాఫిక్ కాంటింజెంట్, ఎస్.టి.ఎఫ్ కాంటింజెంట్, విమెన్ కాంటింజెంట్, హోం గార్డ్స్ దళాలు గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశాన్ని అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శనను తిలకించి, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, శాసనసభ్యులు మరియు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డి, భీమవరం ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్, రవాణా అగ్నిమాపక శాఖ అధికారులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందేశమిస్తూ భారత దేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించి 77వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1950 జనవరి 26న ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యాంగ ఆవిర్భవించడం వల్లే భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికత్వం, న్యాయాలను పూర్తిస్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జిల్లాలో సంతృప్తి స్థాయిలో అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధిని పేర్కొంటూ వ్యవసాయ రంగంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 1.03 లక్షల మంది రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ఉద్యాన రంగం 19,199 హెక్టార్లలో విస్తరించి సుమారు 3,86,057 మెట్రిక్ టన్నుల దిగుబడితో అద్భుతమైన పురోగతి సాధిస్తుందన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలకు అనుగుణంగా 85% రాయితీతో పశు బీమా కల్పించడమే కాకుండా 1936 పశు కిసాన్ క్రెడిట్ కార్డులు ద్వారా 7.34 కోట్ల రుణాలను రైతులుకి అందించామన్నారు. జిల్లాలో 1.32 లక్షల విస్తీర్ణంలో చేపల, రొయ్యలు సాగు జరుగుతోందని, దీనిపై 24,677 మంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఆక్వా సాగును క్రమబద్ధీకరించడానికి అప్సడ చట్టం కింద ఇప్పటి వరకు 63,995 ఎకరాలు నమోదు చేసామన్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాలలో మన జిల్లా రాష్ట్రంలోని 2వ ర్యాంకు, విద్యా పనితీరులో 5ర్యాంకును సాధించి ఆదర్శంగా నిలిచిందన్నారు. జిల్లాలో ఏడు ఐసిడిఎస్ ప్రాజెక్టులు పరిధిలో 1,626 అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ సుమారు 51,000 మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తున్నా మన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద జనవరి నెలలో 2.17 లక్షల మందికి 94 కోట్ల రూపాయల పింఛన్లు అందజేశామన్నారు. జిల్లాలో 353 కోట్ల రూపాయలతో 412 కిలోమీటర్ల మీటర్ల రోడ్ల అభివృద్ధి, విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇప్పటివరకు 83.95 శాతం గ్రామీణ గృహాలకు తాగునీటి కుళాయి కనెక్షన్లు అందించామన్నారు. జిల్లాలో 2025 -26 సంవత్సరాలలో 124.66 కోట్ల రూపాయలతో 2,828 ఎంఎస్ఎంఈ పరిశ్రమలు నెలకొల్పడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. మీ భూమి – మీ హక్కులో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 47 గ్రామాలలో రీ సర్వే పూర్తయింది అన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో రైతులకు రాజముద్రలతో కూడిన 56 వేల పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల అభివృద్ధి మంచి ప్రగతి సాధిస్తున్నాయని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గణతంత్ర దినోత్సవ శుభ తరుణంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టరు, జిల్లా అధికారులు మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షణకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్న జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం తమ సహాయ సహకారాలను అందిస్తున్న ప్రజాప్రతినిధులు, బ్యాంకర్లు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్టీసీ బస్సును నడిపిన మహిళ

**ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బస్ డ్రైవింగ్ లో శిక్షణ పొందిన తొలి ఎస్సీ మహిళ**



**కర్నూలు, నంది పత్రిక......** ప్రధాన మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ్ యోజన పథకం కింద ఎస్సీ యువతకు అందిస్తున్న మోటార్ డ్రైవింగ్ శిక్షణలో భాగంగా, రాష్టం లోనే హెవీ వెహికల్ డ్రైవింగ్‌లో మొట్టమొదటిగా శిక్షణ పొందిన ఎస్సీ మహిళ కర్నూలు నగరానికి చెందిన విశ్వ వాణి. ఈ శిక్షణ లో 20 మంది పాల్గొనగా విశ్వ వాణి ఒక్కటే మహిళ. సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో ప్రదర్శించిన శకటాల్లో బస్ డ్రైవింగ్‌లో శిక్షణ పొందిన ఎస్సీ మహిళ స్వయంగా బస్సును నడుపుకుంటూ రావడం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విశ్వవాణిని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందచేశారు.

# ఆకట్టుకున్న శకటాల ప్రదర్శనలు




**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 26 నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం పెరేడ్ గ్రౌండులో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన అభివృద్ధి కార్యక్రమాల శకటాలు ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ , మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, పౌరసరఫరాల శాఖ, అగ్నిమాపక శాఖ ప్రదర్శనలను వేదికపై నుండి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి , రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు తిలకించారు. శాఖల అభివృద్ధిని సూచిస్తూ రూపొందించిన శకటాల ప్రదర్శనలో విద్యాశాఖకు ప్రథమ, పౌరసరఫరాల శాఖకు ద్వితీయ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖకు తృతీయ స్థానాలకు ఎంపిక చేయడం జరిగింది. సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేకంగా అభినందించారు.



# జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**జాతీయ జెండాను ఎగురవేసిన జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.**

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 26 నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జాతిపిత మహాత్మ గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి జాయింట్ కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీరించి, జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది నాయకులు త్యాగాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛాయుత జీవనాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. నేడు భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందన్నారు. భారతదేశం ప్రపంచంలో 4వ ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. టెక్నాలజీపరంగా ఏఐ, క్వాంటం టెక్నాలజీలో భారతదేశం ముందుకు సాగుతోంది అన్నారు. నేడు మన ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచ దేశాల మన్ననలు పొందుతుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పారిశ్రామికంగా, విద్యా, ఆరోగ్య రంగాలలో జిల్లా కలెక్టర్ సారథ్యంలో మంచి ప్రగతి పదములో ముందుకు సాగుతోందని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డిపిఆర్ఓ తలుపుల నాగేశ్వరరావు, డ్వామా పిడి డాక్టర్ కే సి హెచ్ అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ సహాయ సంచాలకులు కంటిపూడి శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు




**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 26 నంది పత్రిక** గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కలెక్టరేట్ పేరేడ్ గ్రౌండ్స్ లో సోమవారం వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మయూరి స్కూల్ భీమవరం విద్యార్థిని విద్యార్థులు సుజలం సఫలం గీతం, భారతీయ విద్యా భవన్ స్కూలు భీమవరం విద్యార్థిని విద్యార్థులు, ఏ దేశమేగినా ఎందు కాలిడిన గీతం, పి ఎస్ ఎం మున్సిపల్ హై స్కూల్, భీమవరం విద్యార్థిని విద్యార్థులు దిరణ దిరణ గీతం, రూట్స్ స్కూల్ తణుకు విద్యార్థిని విద్యార్థులు నమో నమో గీతం, సెయింట్ మేరీ స్కూల్ భీమవరం విద్యార్థిని విద్యార్థులు దేశమంటే మట్టి కాదో గీతం, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యలమంచిలి విద్యార్థిని, విద్యార్థులు నేలమ్మ నేలమ్మ గీతం, మోగల్లు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు కర్ర సాము ప్రదర్శన, ఆహుతులను అధ్యంతం ఆకట్టుకున్నాయి. పి.ఎస్.ఎం మున్సిపల్ స్కూల్ భీమవరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనకు ప్రథమ స్థానం, మోగల్లు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శనకు ద్వితీయ స్థానం, సెంటిమెరిస్ భీమవరం, భారతి విద్యా భవన్ భీమవరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శనకు తృతీయ స్థానం లభించాయి.



## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జరిగిన గణతంత్ర77వ దినోత్సవం వేడుకలు వేడుకలు



**శిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్లమండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో 77వ రిపబ్లిక్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ ఐ విజయశ్రీ మూడు రంగుల జెండాను ఎగురవేసి రిపబ్లిక్ డే దినోత్సవ విశిష్టతను వివరించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినం అని ఈ రాజ్యాంగం ప్రపంచ దేశాలలోనే అత్యంత శక్తివంతమైనదని ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి కట్టుబడి జీవన విధానం కొనసాగించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి రాజ్యాంగంలో హక్కులు పొందుపరిచారని స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం సౌభ్రతత్వం అందించిన రాజ్యాంగం దేశ పౌరులకు దిక్సూచి లాంటిదని తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర కుమార్ ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం

### నిర్వహించిన వందే మార్ట్ ( వి మార్ట్)

### రక్తదాన శిబిరం ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ

### రక్తదానం చేసిన 40 మంది దాతలు



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 26 ( నంది పత్రిక )** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శ్రీనివాస్ నగర్ లో ఉన్న వందే మార్ట్ ( వి మార్ట్) ఆధ్వర్యంలో,వందే మార్ట్ నిర్వాహకులు చంద్రశేఖర రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రాఘవేంద్రల నిర్వహణలో, విజయ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ జాతీయ పతాకావిష్కరణ చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ పతాక ఆవిష్కరణతో పాటు రక్తదాన శిబిరం నిర్వహించడం ప్రశంసనీయమని నిర్వాహకులను అభినందించారు. వందే మార్ట్ నిర్వాహకులు మల్లికార్జున రెడ్డి, రాఘవేంద్ర లు మాట్లాడుతూ తమ సూపర్ మార్కెట్ల వద్ద ప్రతి ఏటా స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవ వేడుకల్ని నిర్వహించడంతోపాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి తమ ఉద్యోగులు రక్తదానం చేస్తున్నామన్నారు. 2026 వ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం పురస్కరించుకుని తమ వందే మార్ట్ సూపర్ మార్కెట్ లలో 5000 రూపాయల పైగా విలువ చేసే వంటగది వస్తువుల సెట్ 2026 రూపాయలకే ప్రజలకు అందించామని తెలిపారు. రక్తదాన శిబిరంలో 40 మంది దాతలు రక్తదానం చేశారు. వారికి పండ్లు, బ్లడ్ బ్యాంక్ తరఫున ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వందే మార్ట్ నిర్వాహకులు చంద్రశేఖర రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రాఘవేంద్ర, భరత్ కుమార్ రెడ్డి, గణేష్ రెడ్డి, ఎల్లారెడ్డి,విజయ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు రహమతుల్లా, రక్తదాన శిబిర నిర్వాహకులు దాదా నజీర్, సద్దాం, వందే మార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళారాధన,దివ్యాంగుల సంక్షేమ సంఘం, క్రీడా సమాఖ్య కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకావిష్కరణ చేసిన డాక్టర్ రవి కృష్ణ



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 26 ( నంది పత్రిక )** 77వ భారతదేశ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని, సోమవారం కళారాధన, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం,ఐఎంఏ, లయన్స్ క్లబ్, క్రీడా సమాఖ్య కార్యాలయం వద్ద ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ జాతీయ పతాకం ఆవిష్కరించి పతాక వందనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దివ్యాంగుల సంక్షేమానికి, కళలను, కళాకారులను ప్రోత్సహించడానికి, క్రీడల అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి అన్ని సంస్థలు తమ కృషిని కొనసాగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం. పి. వి. రమణయ్య, ఉపాధ్యక్షులు వెంకటరావు, ప్రధాన కార్యదర్శి రామలింగం,సంయుక్త కార్యదర్శి మధు కుమార్, కార్యవర్గ సభ్యులు చలపతి, దుర్గారావు,శ్రీనివాసులు, ఇండియన్ బ్యాంక్ ఆఫీసర్ మల్లేష్,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజా చక్రవర్తి,కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, రామయ్య, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు, సూర్య,దివ్యాంగులు, కళారాధన సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ కు సీసీ కెమెరాలు విరాళం.



**బేతంచెర్ల జనవరి 26 ( నంది పత్రిక ).** శ్రీ సరస్వతి శిశుమందిరం, ఉన్నత పాఠశాల బేతంచెర్ల యందు 77 వ గణ తంత్ర వేడుకలు పాఠశాల సమితి అధ్యక్షులు ఇ ఎస్.మారుతీ కృష్ణన్, పాఠశాల కార్యదర్శి ం. మద్దిలేటి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పాఠశాలకు సి.సి కెమెరా లను విరాళంగా ఇచ్చినటువంటి దాత జి ఎస్. ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రియదర్శిని, ఆఫీఫా, ఉషారాణి లు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో తమ సందేశం అందించారు.పదవ తరగతి విద్యార్థులు పిరమిడ్ ఆకారం లో జెండా చేత పట్టుకొని విన్యాసాలు చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి.హెచ్.ఎం ఇ.తిరుమలేష్ గౌడ్ కార్యక్రమం విజయవంతం చేసినందుకు స్టాఫ్ ను అభిందించారు. ఈ కార్యక్రమం లో పలువురు పురప్రముఖులు, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లి దండ్రులు ఇందులో పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ లో ఘనంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య జన్మదిన వేడుకలు.

### కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ మండ్రా సురేంద్రనాథ్ రెడ్డి.

**నందికొట్కూరు జనవరి 26( నంది పత్రిక )** నందికొట్కూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు సోమవారం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య జన్మదిన వేడుకలు చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మండ్రా సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి తమ ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజ్యాంగ విలువల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### - శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి









**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 26 ( నంది పత్రిక )** ఎస్బీఐ కాలనీలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఎన్.సి.సి (బీజజ) క్యాడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి (చైర్మన్): గణతంత్ర దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, ఇది మన రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కులను, బాధ్యతలను గుర్తు చేసే రోజని పేర్కొన్నారు. 2047 నాటికి "వికసిత్ భారత్" (అభివృద్ధి చెందిన భారత్) లక్ష్యాన్ని చేరుకోవడంలో యువత పాత్ర కీలకమని, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కె.బి.వి. సుబ్బయ్య (ప్రిన్సిపాల్): భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు.ఎ.ఎస్. ప్రగతి రెడ్డి (డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్): విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు మరియు సృజనాత్మకతను వెలికితీయడమే కళాశాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

**సంక్రాంతి వేడుకల విజేతలకు బహుమతుల ప్రదానం:**ఇటీవల కళాశాలలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

**విజేతల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:**

**1. వంటల పోటీలు** ప్రథమ బహుమతి: అఖిల (బి.ఎస్సీ ప్రథమ సంవత్సరం)

ద్వితీయ బహుమతి: ఉషశ్రీ (బి.ఎస్సీ ద్వితీయ సంవత్సరం)

తృతీయ బహుమతి: నరసింహ (బి.ఎస్సీ ద్వితీయ సంవత్సరం)

**2. ముగ్గుల పోటీలు** ప్రథమ బహుమతి: రిషశ్రీ & బృందం (బి.బి.ఏ ప్రథమ సంవత్సరం)

**ద్వితీయ బహుమతి**: ఎం. లక్ష్మీదేవి & బృందం (బి.ఎస్సీ ద్వితీయ సంవత్సరం)

**తృతీయ బహుమతి:** సుస్మిత & బృందం (బి.సి.ఏ 'బి' సెక్షన్ ప్రథమ సంవత్సరం)

**3. గాలిపటాల తయారీ ప్రథమ బహుమతి:** రాకేష్ నాయుడు

**ద్వితీయ బహుమతి:** చరణ్ **తృతీయ బహుమతి:** హరి చైతన్ ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## సముద్ర గర్భంలో గణతంత్ర వేడుకలు

### - దేశభక్తిని చాటుకున్న శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్ గడ్డం హేమంత్ రెడ్డి





**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 26 ( నంది పత్రిక )** నంద్యాల, జనవరి 26, 2026: నంద్యాలలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ స్వయం ప్రతిపత్తి కళాశాల డైరెక్టర్, ప్రముఖ స్కూబా డైవింగ్ సర్టిఫైడ్ డైవ్ మాస్టర్ గడ్డం హేమంత్ రెడ్డి గారు ఈ ఏడాది గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత వినూత్నంగా నిర్వహించి అందరినీ ఆశ్చర్యపరిచారు. డైవ్ అడ్డ మరియు వారి బృందంతో కలిసి సముద్ర అంతర్భాగంలోకి వెళ్లి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, భారతదేశం పట్ల తనకున్న అపారమైన భక్తిని మరియు గౌరవాన్ని చాటుకున్నారు.సాధారణంగా గణతంత్ర వేడుకలు నేలపైన, పర్వతాల పైన జరగడం మనం చూస్తుంటాం. కానీ, హేమంత్ రెడ్డి గారు ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని, సముద్రపు లోతుల్లో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడం ద్వారా దేశం గర్వించేలా చేశారు.ఈ అద్భుతమైన విషయం తెలుసుకున్న కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి గారు హేమంత్ రెడ్డి గారిని మరియు వారి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: "శ్రీ రామకృష్ణ విద్యాలయ డైరెక్టర్ హేమంత్ రెడ్డి గారు కేవలం విద్యావేత్తగానే కాకుండా, స్కూబా డైవింగ్‌లో సాధించిన నైపుణ్యాన్ని ఉపయోగించి సముద్ర గర్భంలో గణతంత్ర వేడుకలు జరపడం మా అందరికీ గర్వకారణం. యువతకు స్ఫూర్తినిచ్చేలా ఇలాంటి సాహసోపేతమైన కార్యక్రమాలు చేయడం అభినందనీయం." సముద్ర అంతర్భాగంలో జాతీయ జెండాను ఎగురవేసిన డైరెక్టర్ గడ్డం హేమంత్ రెడ్డి సాహసాన్ని ప్రస్తావిస్తూ.. "దేశభక్తి అంటే కేవలం మాటల్లో చెప్పేది కాదు, అది గుండెల్లో ఉండాలి. హేమంత్ రెడ్డి సముద్ర గర్భంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సరికొత్త చరిత్ర సృష్టించారు. విద్యార్థులు కూడా తమ రంగాల్లో ఇలాంటి వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలి" అని ప్రశంసించారు. ఈ సాహసంలో హేమంత్ రెడ్డి తో పాటు పాల్గొన్న వారి బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ కె.బి.వి. సుబ్బయ్య , డీన్ ప్రగతి రెడ్డి , అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలియజేశారు

## మహానంది మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.







**మహానంది, జనవరి 26 (నంది పత్రిక):-** మహానంది మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పి. రమాదేవి,మహానంది పోలీస్ స్టేషన్లో ఎస్ఐ.ఎన్ రామ్మోహన్ రెడ్డి,విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి,మహానంది దేవస్థానంలో ఈవో శ్రీనివాసరెడ్డి,ఎంపీడీవో కార్యాలయంలో మహమ్మద్ దౌలా,జాతీయ జెండాను ఎగురవేసి,జెండా వందనం చేశారు.వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితమే, మనకు స్వతంత్రం సిద్ధించిందిన్నారు.వాళ్ళ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు.పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.మహానందీశ్వర పబ్లిక్ స్కూల్లో వందేమాతరం గేయానికి చిన్నారుల నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

## నగరపాలక సంస్థ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.





**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 26 నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం లో సోమవారం 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమిషనర్ ఎన్.మౌర్య జాతీయ జెండాను ఆవిష్కరించగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, కార్పొరేటర్ ఎస్.కె.బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా త్యాగాలు చేసి స్వాతంత్రం తెచ్చారని, వారి త్యాగాల వల్లే నేడు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా మనం అందరూ కలసికట్టుగా దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసి మున్సిపల్ కార్పొరేషన్ అద్భుతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. శ్రీవారు నిలయమైన తిరుపతికి రోజు కు 50 నుండి 60 వేల మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి వస్తుంటారని, వారికి మెరుగైన సేవలు అందించడం మన కర్తవ్యం అన్నారు. నగరాన్ని ఎంత శుభ్రంగా ఉంచుకున్నా భక్తులు చెత్త వేస్తుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో పనిచేయడం ఒక సవాల్ అన్నారు. అయినా ఎంతో చక్కగా పని చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా తిరుపతి నగర ప్రాశస్త్యం దశదిశలా చాటేలా అందరూ పని చేయాలని తెలిపారు. ఉద్యోగులు ఒకరినొకరు సమన్వయం చేసుకుని చక్కగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదాదేవి, సూపరింటెండెంట్ ఇంజినీరు శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డి.ఈ.లు, ఏసీపీ, సూపరింటెండెంట్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొనేటమ్మపల్లె గ్రామం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

### జాతీయ జెండాను ఎగరవేసిన సర్పంచ్ దామోదర్ రెడ్డి.





**నందికొట్కూరు జనవరి 26( నంది పత్రిక)** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నందికొట్కూరు మండల పరిధిలోని కొనేటమ్మా పల్లె గ్రామపంచాయతీ నందు పంచాయతీ కార్యదర్శి అనురాధ ఆధ్వర్యంలో , సర్పంచ్ దామోదర్ రెడ్డి అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహనీయుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి సర్పంచ్ పోతుల దామోదర్ రెడ్డి నివాళులు అర్పించి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ పోతుల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాధనుల ఫలితమే దేశానికి స్వాతంత్రం లభించిందని, భారతదేశానికి చక్కటి రాజ్యాంగాన్ని రచించుకొని సర్వసత్తాక దేశంగా అవతరించిన జనవరి 26 దినాన్ని గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. స్వాతంత్ర సమరయోధుల ను యువత స్ఫూర్తిగా తీసుకొని దేశ ప్రగతికి బాధ్యతాయుతమైన పౌరుడుగా మెలగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ బి శ్యామలమ్మ, బి ఎల్లన్న, బి రఘు, బి యువరాజు, కే కృష్ణ బూత్ ఇంచార్జ్ బోరెల్లి ప్రకాశం, మరియు టిడిపి గ్రామ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఘనంగా జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నంది పత్రిక గడివేముల** గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాఠశాల కరెస్పాండంట్ ఎం.రామేశ్వరరావు గారి చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గౌరవనీయులు పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు విద్యార్థులందరికీ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. జనవరి 26, 1950 ఆమోదించబడిన భారత రాజ్యాంగం కేవలం చట్టపరమైనది కాదు ఇది న్యాయం,శిక్ష, సమానత్వం మరియు సౌభ్రాతృత్వశీ సూత్రాలకు సజీవ నిదర్శనం. కుల,మత,లింగ భేదాలు లేకుండా ప్రతి పౌరునికి సమాన హక్కులు మరియు అవకాశాలు ఉండేలా మన రాజ్యాంగాన్ని తయారు చేశారు. మన రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాలలో భారతదేశం వివిధ రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధించింది. మన దేశం యొక్క వైవిధ్యం దాని బలం మరియు భారతదేశంలో రూపొందించే సంస్కృతులు భాషలు మరియు సాంప్రదాయాల వస్త్రాలు మనందరికీ గర్వకారణం. మన రాజ్యాంగం యొక్క ఆదర్శాల పట్ల దేశభక్తి మరియు నిబద్ధత యొక్క స్ఫూర్తిని గుండెల్లో నింపుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఏవో. ఎంబీఎన్. రాఘవేంద్రరావు మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. ఈ రాజ్యాంగం వల్లనే మనకు స్వేచ్ఛగా జీవించడానికి హక్కులు లభించాయి. ఇంకా మనం ఇంత స్వేచ్ఛగా ధైర్యంగా బ్రతకడానికి మన దేశ సైనికులు మన దేశ స్వాతంత్ర పోరాట ధీరులు ముఖ్య కారణం. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం అని తెలియజేశారు. తర్వాత గణతంత్ర దినోత్సవం గురించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పిరమిడ్లు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థినీ విద్యార్థులు వేసిన వేషధారణ,పాడిన దేశభక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు. ఏవో.ఎంబీఎన్. రాఘవేంద్రరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను చాలా ఘనంగా జరిపారు.

నంది పత్రిక
మంగళవారం 27 - 01 -2026

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైన కాటసాని శివ నరసింహ రెడ్డి





**కర్నూలు నంది పత్రిక......** వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కుమారుడు కాటసాని శివ నరసింహ రెడ్డి కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా పాణ్యం నియోజకవర్గంలోని యువకులు,నాయకులు కార్యకర్తలు కాటసాని అభిమానులు భారీ ఎత్తున సంఖ్యలో కాటసాని రాంభూపాల్ రెడ్డి నివాసానికి చేరుకొని గజ మాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.కాటసాని శివ నరసింహారెడ్డి మాట్లాడుతూముందుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశాలు కల్పించకుండా మోసం చేశారని ఆయన అన్నారు...ప్రతి ఏడాదికి జాబు క్యాలెండర్ ప్రకటిస్తామని నమ్మించి మోసం చేశారని కాటసాని శివ నరసింహారెడ్డి మండిపడ్డారు.మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో యువత నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చారని, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను అందిస్తామని ఇప్పటికీ అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు..రానున్న రోజుల్లో యువత సమస్యలపై ఉద్యోగ అవకాశాల పై కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు..రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి తెలిపారు..

# రెవెన్యూ శాఖలో ఆరుగురికి ఉత్తమ సేవ అధికారుల అవార్డు



**ఆదోని ప్రతినిధి, జనవరి 27,నంది న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కర్నూల్ లో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి చేతుల మీదుగా ఉత్తమ సేవ అధికారిల ప్రశంస పత్రాలను ఆదోని రెవెన్యూ శాఖలో ఆరుగురు అందుకున్నారు. ఉత్తమ సేవా అధికారి అవార్డు అందుకున్న వారిలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అడ్మిషన్ ఆఫీసర్ వసుంధర, తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్టిటి పెద్దయ్య, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ రాజశేఖర్ గౌడ్, నెట్వర్క్ ఇంజనీర్ సుభాన్ బాబు, సబ్ కలెక్టర్ ఆఫీస్ సుబర్డినేట్ తిమ్మక్క రామయ్య, ప్రియదర్శిని లు ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.

# ఉత్తమ సేవలకు అవార్డులు




**ఆదోని ప్రతినిధి,జనవరి 25,నంది న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూల్ లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు అవార్డులను జిల్లా ఉన్నతాధికారులు అందించారు. సోమవారం ఉదయం జరిగిన వేడుకల్లో ఆదోని మండలనికి చెందిన పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ మల్లికార్జున కు ఉత్తమ సేవా అవార్డు ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. అదేవిధంగా రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ రాజశేఖర్ గౌడ్ కు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మల్లికార్జున, రాజశేఖర్ గౌడ్ లు మాట్లాడుతూ తమకు తమ శాఖలో చేస్తున్న సేవలను గుర్తించి కలెక్టర్ ఈ అవార్డు ఇవ్వడం తమకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో స్వాతంత్ర సమరయోధ కుటుంబ సభ్యులకు ఘన సన్మానం చేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక......**77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధ వారసులకు ఘన సన్మానం చేయడం, వారు చేసిన త్యాగాలను తలుచుకోవడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.సోమవారం జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా వందనం అనంతరం స్వాతంత్రంలో పాలు పంచుకున్న స్వాతంత్ర సమరయోధుల వారసులను కలెక్టర్ ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాలు పంచుకొని వారి జీవితాలను త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల వారసులను సన్మానించుకోవడం మన భాద్యత అన్నారు. సన్మానం పొందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యుల వివరాలు.

1. గుర్రం జైపాల్ రెడ్డి ం/శీ గుర్రం వెంకట్ రెడ్డి, కెవిఆర్ గార్డెన్, కర్నూలు.
2. ఎస్.ఉమాదేవి ఔ/శీ సర్దార్ బుచ్చిబాబు, నాగప్ప వీధి, కర్నూలు
3. జి.సుబ్బమ్మ ష/శీ జి.సత్య నారాయణ, కలే కరీం మస్జీద్ దగ్గర, కర్నూలు.
4. శ్రీమతి ఎం.సి.ఎంకమ్మ, ష/శీ ఎం.సి.శుభకర్, చిన్నా మార్కెట్, కర్నూలు.
5. ఎస్.డి.నాగేంద్ర ప్రసాద్, ం/శీ ఎస్.డి.నారాయణ రావు, కర్నూలు టౌన్
6. డి.రాధాకృష్ణ మూర్తి, ం/శీ డి.చెన్నయ్య, బాలాజీ నగర్, కర్నూలు
7. ఎస్.ఐ.భాష బియబాని, ం/శీ ఎస్ఎంకే.బియబాని, జర్నలిస్ట్ కాలనీ, కర్నూలు.
8. కల్నల్ ఐఎస్.సయీద్, శిల్పా సింగపూర్ టౌన్ షిప్, కర్నూలు వీరిని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ దుశ్శాలువ మరియు పూలమాలతో సన్మానించారు.

## శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 26 ( నంది పత్రిక )** బాలాజీ కాంప్లెక్స్‌లోని శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, దేశభక్తి వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ శ్రీ సుధాకర్ ఆయన సతీమణి రమ్య రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. భారత రాజ్యాంగ విలువలు, దేశ స్వాతంత్ర్యానికి త్యాగం చేసిన మహనీయుల సేవలు, విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాల్సిన అవసరం గురించి ఆయన తన సందేశాన్ని తెలిపారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. పిరమిడ్ ప్రదర్శనలు, హూలాహూప్ నృత్యాలు, దేశభక్తి స్కిట్లు, ప్రసంగాలు, మైమ్ షోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు చేసిన ఫ్యాన్సీ డ్రెస్సులు కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చాయి.పాఠశాల ప్రాంగణం అంతా కాషాయం, తెలుపు, పచ్చ రంగులతో అలంకరించబడి, దేశభక్తి భావోద్వేగాలతో మార్మోగింది. ఈ వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి, ఐక్యత, బాధ్యత భావాలను పెంపొందించాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పాములపాడు మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా




**పాములపాడు జనవరి26 (నందిపత్రిక)–** పాములపాడు:– పాములపాడు మండలంలోనీ, 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం దగ్గర తహసిల్దార్– జి.సుభద్రమ్మ, పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్ఐ– పి.తిరుపాలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం దగ్గర ప్రిన్సిపాల్– ఎం.రాజ్యలక్ష్మి, జిల్లా పరిషత్ హైస్కూల్ దగ్గర హెచ్ఎం–ఎన్.శ్రీధర్ రెడ్డి, శ్రీ వివేకానంద విద్యా విహార్ హై స్కూల్ దగ్గర కరస్పాండెంట్– ఆర్ఎస్ఆర్.గోపాల్, గ్రంథాలయం దగ్గర లైబ్రరీ రియల్ సి.వి.కృష్ణారెడ్డి, వేంపెంట గ్రామ సచివాలయం దగ్గర సర్పంచ్ వై.మాణిక్యమ్మ, తదితర ప్రభుత్వ కార్యాలయం దగ్గర మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేసి, రెపరెపలాడించడం జరిగింది. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాములపాడులోని, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర బిసిల జాతీయ ప్రధాన కార్యదర్శి–డాక్టర్ బత్తుల సంజీవరాయుడు ఆధ్వర్యంలో జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల అబ్రహం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్, బిజెపి జిల్లా నాయకులు చల్లా దామోదర్ రెడ్డి, సోషల్ వర్కర్ కలపండి నాగరాజు, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, సోషల్ మీడియా ప్రతినిధులు గోవిందు, మోసే, దక్కా శ్రీకాంత్, ఏసన్న తదితరులతో కలిసి "రాయలసీమ వెనుకబాటుతనం– మన కర్తవ్యం" కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. లింగాల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు సోషల్ వర్కర్, నవీన్ కుమార్ గౌడ్ నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, తదితర నాయకులతో కలిసి 7 అంగన్వాడి కేంద్రాలకు కుక్కర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ జి.సుభద్రమ్మ, డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబు, ఎస్ఐ పి.తిరుపాలు, కేజీబీ ప్రిన్సిపాల్ ఎం.రాజ్యలక్ష్మి, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎన్.శ్రీధర్ రెడ్డి, శ్రీ వివేకానంద విద్యా విహార్ హై స్కూల్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్.గోపాల్, గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి, తదితరులు మాట్లాడుతూ మన రాజ్యాంగం చూపించిన మార్గంలో నడుచుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరం మన వంతు బాధ్యత నిర్వర్తిద్దాం. మన హక్కులతో పాటు మనపై ఉన్న బాధ్యతలను గుర్తు చేసే రోజు ఇది. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులందరికీ ఈ సందర్భంగా వినమ్ర వందనం చేస్తూ, మన రాజ్యాంగ విలువలు ఎల్లప్పుడూ మనకు దారి చూపాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం. దేశం గొప్పగా ఉండాలంటే ముందుగా పౌరులు బాధ్యతగా ఉండాలి. దేశాన్ని ప్రేమించడం మాటల్లో కాదు, మన పనుల్లో, మన నడవడిలో కనిపించాలి. ఒక్క రోజు దేశం గురించి ఆలోచించడం కాదు, ప్రతి రోజు దేశం కోసం జీవించడమే నిజమైన దేశ భక్తి. మన రాజ్యాంగ విలువలే మన గుర్తింపు, మన గౌరవం, మన గమ్యం. భారతీయుడిగా పుట్టడం గర్వం, మంచి భారతీయుడిగా జీవించడం బాధ్యత అని, ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ డిటి– ఎస్.సుప్రియ, ఏ ఎస్ఓ– ఎస్.తేజశ్రీ, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం అధ్యాపకులు మరియు ఉపాధ్యాయులు బి.ఈరమ్మ, భవాని, రాజేశ్వరమ్మ, సువర్ణ, ,జి.సోనియాదేవి, జి.శ్యామల, శశికళ, కే.కళ్యాణి, కె.జయమ్మ, వై.వి.అనురాధ, రాధమ్మ, వై.వి.రమణమ్మ, ప్రవీణ, నవ్నీత్, ఎస్.రమాదేవి, మాస్, కె.శైలజ మనిషా, నౌషిత్, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు హైమావతి, శారద, మనోరంజని, స్వామి శేఖర్, దామరేకుల.రవి, సుబ్బ నాయక్, రాంప్రసాద్, నజీర్ భాష, శ్రీనివాసులు, ఖాజా హుసేన్, ద్రాక్షాయిని భాయి, సుహాసిని, చిన్న భారతి, శివనాగ లక్ష్మి, కె.రాజశేఖర్, విజయబాబు, ఏ.సుధాకర్, మల్లిక, మురళి, రంగారెడ్డి, రామకృష్ణ, రవీంద్రబాబు, రమణి బాయి, భవిత పాఠశాల ఉపాధ్యాయులు శంషుద్దీన్, రామ్మూర్తి, హెడ్ కానిస్టేబుల్ బి.వి.రమణ, కానిస్టేబుల్ చెన్నయ్య, మండల డీలర్ల సంఘం నాయకులు–జి.నాగభూషణరావు, ఎస్.టీ.హుసేన్, సునీల్, ఎం.శేఖర్, వీఆర్వోలు శివన్న, హుసేన్ సాహెబ్, ముర్తుజా, వేంపెంట గ్రామ వార్డ్ మెంబర్లు–లెనిన్ బాబు, గంట.రమేష్, జోసెఫ్, విజయలక్ష్మి, రఘునాయక్, సత్యనారాయణ, షాలు, నాయకులు నెమలి రమణారెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కలెక్టర్,ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంస పత్రం అందుకున్న అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి.

**నందికొట్కూరు జనవరి 26( నంది పత్రిక)** నందికొట్కూరు అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ వై ప్రవీణ్ కుమార్ రెడ్డి సోమవారం నంద్యాల జిల్లా నందు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఎస్పీ సునీల్ షేరాన్ చేతుల మీదుగా ఉత్తమ పోలీసు అధికారిగా ప్రశంస పత్రం అందుకున్నారు. నందికొట్కూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తూ అసాధారణమైన కేసులు చేదించి , విధి నిర్వహణలో ఆయనకున్న ఆయనకున్న నిబద్ధతకు, శాంతి భద్రతల పరిరక్షణకు, బాధితులకు సత్వర న్యాయం చూపిన సేవలకు రిపబ్లిక్ డే నందు వివిధ శాఖల్లో ఉత్తమ ఉద్యోగులుగా పనిచేసే ఉద్యోగులను ప్రశంసిస్తూ అందించే కార్యక్రమంలో నందికొట్కూరు అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం అందుకున్న సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి కి ఎస్సైలు చంద్రశేఖర్,సురేష్ లు మరియు పోలీస్ సిబ్బంది పలువురు ప్రజా సంఘాల నాయకులు పలువురు అభినందనలు తెలిపారు.



# ఘనంగా సిపిఐ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### రాజ్యాంగాన్ని పరిరక్షించాలి, దేశాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేసిన సిపిఐ నాయకులు




**బద్వేల్ జనవరి 26నంది పత్రిక :** భారత గణతంత్ర దినోత్సవం, ప్రతి సంవత్సరం జనవరి 26న జరుపుకునే జాతీయ పండుగ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు జండా ఆవిష్కరించడం జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ జండా ఎగరవేసి మాట్లాడడం జరిగింది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి, భారతదేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా అవతరించిన చారిత్రక ఘట్టానికి గుర్తుగా దీనిని నిర్వహిస్తారు. ఇది బ్రిటిష్ వలస పాలనకు ముగింపు పలికి, ప్రజలే పరిపాలకులైన 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, భారతదేశానికి సొంత రాజ్యాంగం లేదు. 1930లో జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో లాహోర్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో జనవరి 26ని "పూర్ణ స్వరాజ్" (సంపూర్ణ స్వాతంత్ర్యం) దినంగా ప్రకటించారు. ఆ చారిత్రక తేదీని గుర్తుచేసుకోవడానికి 20 ఏళ్ల తర్వాత అదే తేదీన రాజ్యాంగాన్ని అమలు చేశారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రాజ్యాంగాన్ని పరిరక్షించండి దేశాన్ని కాపాడండి అంటూ భారత పౌరులమైన మేము భారత రాజ్యాంగ పీఠిక ప్రకటించిన ఆశయాలకు బద్ధులమై ఉంటామని భారతదేశాన్ని సార్వభౌమ సామ్యవాద. లౌకిక.ప్రజాస్వామ్య.గణతంత్ర.రాజ్య వ్యవస్థగా నిర్మించేందుకు పూనిక వహిస్తామని దేశ ప్రజలందరికీ సామాజిక.ఆర్థిక.రాజకీయ.న్యాయం ద్వారా సమాన అవకాశాలు పొందేలా కృషి చేస్తామనికుల.మత .భాషాపరమైన విద్వేషాలకు లోను కాకుండా సోదర భావం పెంచుకొని దేశ సమైక్యతకు దోహదం చేస్తామని రాజ్యాంగ పీఠిక ప్రస్తావించిన లక్ష్యాల సాధనకు పాటుపడతావని ప్రతిజ్ఞ చేస్తున్నాము అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.బాలు ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ సహాయ కార్యదర్శులు ఇమ్మానియేల్ పివి రమణ జిల్లా సమితి సభ్యులు పదిగే వెంకటరమణ. నాగరాజు. శాఖా కార్యదర్శులు నాగసుబ్బయ్య. ఓలుపతి.రవి. నాయకులు సుబ్బారెడ్డి ఏసన్న చెన్నయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యల చెరువు లో గణతంత్ర దినోత్సవం.



**బేతంచెర్ల జనవరి 26 ( నంది పత్రిక ).**సోమవారం వాసవి క్లబ్ వారు బేతంచర్ల పట్టణంలోని అయ్యలచెరువు లోనిగ వర్నమెంట్ ప్రాథమిక పాఠశాల నందు 77వ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరిగింది.ఆ స్కూల్ నందు చిన్నపిల్లలకు కూల్ డ్రింక్ బాటిల్స్ మరియు బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో బేతంచెర్ల వాసవీ క్లబ్ ప్రసిడెంట్ ఎం.వెంకట రమణ, సెక్రెటరి,ఇ.మధు సురేంద్ర,ట్రెజరర్ బి. జగన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ అధికారిగా ఏఆర్ ఏఎస్ఐ జమాల్ సాహెబ్ ఎంపిక



**రుద్రవరం ప్రతినిధి జనవరి 26 (నంది పత్రిక):** నంద్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రుద్రవరం మండలం కొండమాయపల్లె గ్రామానికి చెందిన ఏఆర్ ఏఎస్ఐ జమాల్ సాహెబ్ ఉత్తమ అధికారిగా ఎంపికై ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ఆయన కనబరిచిన అంకితభావానికి మరియు విశేష ప్రతిభకు గుర్తింపుగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మరియు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆయనకు ఈ గౌరవాన్ని అందజేశారు. స్వగ్రామమైన కొండమాయపల్లెకు చెందిన వ్యక్తి ఇలా జిల్లా స్థాయి వేదికపై పురస్కారం అందుకోవడం పట్ల గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక సాధారణ స్థాయి నుండి కష్టపడి పోలీస్ శాఖలో గుర్తింపు తెచ్చుకున్న జమాల్ సాహెబ్ యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు.

## రుద్రవరం మండలంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



**రుద్రవరం ప్రతినిధి జనవరి 26 (నంది పత్రిక):** మండలంలోని పలు గ్రామాలలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, పోలీస్ స్టేషన్లో ఎస్సై జయప్ప, ఫారెస్ట్ కార్యాలయంలో రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి, హైస్కూల్లో హెడ్మాస్టర్ వెంకటరమణ, మోడల్ స్కూల్లో మున్సిపల్ నాగేశ్వరరావు, పశు వైద్యశాలలో ఏడి డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ పలు సచివాలయాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

# ఘనంగా రిపబ్లిక్ డే కార్యక్రమం

### రాష్ట్ర మొదలియర్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక ) జనవరి 26 :** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ పరిధిలో గౌడపనూరు, చెక్కునత్తం, కనమ పచార్లపల్లి, అడవి ములకలపల్లి తదితర గ్రామాల ప్రాథమిక పాఠశాలలు, చెక్కునత్తం సచివాలయం లో గణతంత్ర దినోత్సవ కార్యక్రమం లో పాల్గొని విద్యార్థుల కు బహుమతులు పంపిణీ, జెండా ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు కనకరాజు,పార్టీ అధ్యక్షులు బీరప్ప, బూత్ ఇంచార్జి లు వినోద్, బాలు, కమిటీ సభ్యులు శరవణ, హరికృష్ణ, చంద్రబాబు, మాదేశ్, వెంకటాచలం, గోపి, రమేష్, రామస్వామి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా77వ గణతంత్ర దినోత్సవం



**కల్లూరు నంది పత్రిక....** ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం నెరవాడ గ్రామం కల్లూరు మండలం లో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జెండాఎగురవేసి శుభాకాంక్షలు ప్రజలకు తెలపడం &మిఠాయిలు,పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, ఉపాధ్యాయులు శర్మ, బషీర్, టీడీపీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా 77వ. గణతంత్ర దినోత్సవం





## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**కర్నూలు నంది పత్రిక.....**ఘనంగా 77వ. గణతంత్ర దినోత్సవం సందర్భంగా 41 వార్డు వీకర్ సెక్షన్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీసీ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా మన ప్రియతమ నాయకురాలు పాణ్యం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్కూల్ టైం నుండే ఒక గోల్ తో చదవాలని మంచి అలవాట్లు అలవర్చుకోవాలని పెద్దలను విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ పోయిన విద్యా సంవత్సరం (2024- 2025) స్కూల్ ఫస్ట్, 10,000/- రూ సెకండ్,8,000/- రూ థర్డ్, 5,000- రూ వచ్చిన విద్యార్థులకు ఇప్పుడు ప్రైస్ మణిని ఎమ్మెల్యే చేతులమీదుగా ఇవ్వడం జరిగింది ఇలాగే వచ్చే ఏడాది (2025-2026). సంవత్సరంలో కూడా బాగా చదివి 1ర,2అ,3తీ, వచ్చిన వారికి కూడా బహుమతులు ఇస్తామని తెలియజేశారు 41 వ వార్డు ఇన్చార్జి ఇప్పుడు 10వ క్లాస్ ఎగ్జామ్ రాసే విద్యార్థులకు పెన్ మరియు ప్యాడ్ ఉచితంగా అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 4వ టౌన్ యస్. ఐ గోపినాథ్ ,క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి , 37 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర , 41వ వార్డు ఇన్చార్జి నాగేశ్వరరావు , స్కూల్ ప్రధానోపాధ్యాయులు అరుణ యం.ఇ.ఓ రామచంద్రుడు మరియు స్కూల్ ఉపాధ్యాయులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొనడం జరిగింది...

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక )** జనవరి 26 కుప్పం: కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా బిసిఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బి సి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి.సి. నాగరాజ్, వైస్ చైర్మన్ డా. సునీల్ రాజ్ సంయుక్తంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. బి.సి. నాగరాజ్ మాట్లాడుతూ..మన స్వేచ్ఛ వెనుక ఎన్నో వీరుల త్యాగాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఆ త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ, సాధికారత లభించాయని, యువత తమ విజ్ఞానం, నైపుణ్యాలతో దేశాభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వైస్ చైర్మన్ డా. సునీల్ మాట్లాడుతూ, ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశం శాంతియుతంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రపంచానికి శాంతి, అహింస సందేశాన్ని అందించే విధంగా పెహల్గాం, ఆపరేషన్ సింధూర్ వంటి అంశాలలో దేశం పాటించిన విధానం భారతదేశానికి అంతర్జాతీయంగా గౌరవాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. యువత ఉత్తమ లక్ష్యాలతో, నిజాయితీతో, తమ విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి అంకితం చేయాలని సూచించారు. ఈ వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం చివర్లో దేశభక్తి వాతావరణంలో వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. భాస్కరన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 26 . (నంది పత్రిక ):**శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో జాతీయ జెండాను కళాశాల చైర్మన్ డా. యం. శాంతిరాముడు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులు అలవర్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలు విద్యార్థులలో పెంపొందించాలని సూచించారు.ఈ గర్వకారణమైన సందర్భంలో, ఉపాధ్యాయుల ప్రాధాన్యతను ప్రత్యేకంగా గుర్తు చేయదలుచుకున్నాను.ఉపాధ్యాయులే నిజమైన అర్థంలో భారతదేశానికి పునాదిస్థంభాలు. వారు యువ మనసులను తీర్చిదిద్దుతారు, వ్యక్తిత్వాన్ని నిర్మిస్తారు, విలువలను పెంపొందిస్తారు.ఉపాధ్యాయులను గౌరవించి, వారికి శక్తినిచ్చినప్పుడే ఒక దేశం అభివృద్ధి చెందుతుంది. =+వీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో, ఉపాధ్యాయులను మేము దేశ నిర్మాతలుగా భావిస్తాము. వారి మార్గదర్శకత్వం, అంకితభావం భవిష్యత్ తరాలకు వెలుగునిచ్చే దీపాలవంటివి.భారతదేశం ప్రాచీన జ్ఞానం, సంపన్న వారసత్వానికి నిలయం. వేదాలు భారతదేశానికి లభించిన దైవిక వరం. అవి మానవాళికి శాశ్వతమైన జ్ఞానాన్ని అందిస్తూ, సత్యం, క్రమశిక్షణ, సామరస్యం మరియు జ్ఞానానికి గౌరవం వంటి విలువలను మనకు బోధిస్తాయి. వేల సంవత్సరాలుగా ఈ ఆధ్యాత్మిక, బౌద్ధిక వారసత్వం మన సంస్కృతిని దిశానిర్దేశం చేస్తూ, ఈరోజు కూడా ప్రపంచాన్ని ప్రేరేపిస్తోంది.ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలను కూడా అలవర్చుకోవాలని సూచించారు.దేశానికి ఉపయోగపడే నైపుణ్యాలను పెంపొందించుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఉత్తమ పాడి రైతుగా డాక్టర్ శేష ఫణికి అవార్డు



**మహానంది, జనవరి 26 (నంది పత్రిక):-** మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన డాక్టర్ శేషఫణి ఉత్తమ పాడి రైతుగా అవార్డు అందుకున్నారు. సోమవారం గుంటూరులో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీ ఎల్ డిఏ సీఈవో ఎం. శ్రీనివాసరావు ఆర్గానిక్ ఫార్మింగ్ ఉత్తమ పాడి రైతుగా ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందజేశారు. డాక్టర్ శేష ఫణి మాట్లాడుతూ.. మహానంది మండలం గోపవరం గ్రామంలో శివ ఫార్ఛ్యూన్స్ స్థాపించి ఆర్గానిక్ ఫార్మింగ్ చేస్తూ పంటలు, పశు పోషణ చేస్తున్న ఆయనకు ఈ అవార్డు లభించిందని తెలిపారు.

## శ్రీ మఠంలో కర్నూలు జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి వాసు



**మంత్రాలయం , జనవరి 26,** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కర్నూలు జిల్లా ఆరవ అడిషనల్ స్పెషల్ ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి పి . వాసు కుటుంబ సభ్యులు సోమవారం వచ్చారు. వారికి మంత్రాలయం సిఐ రామాంజులు స్వాగతం పలికారు. వారు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు , రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. వారి వెంట ఎస్ఐ మల్లికార్జున , హెడ్ కానిస్టేబుల్ రమణ పాల్గొన్నారు.

## కలెక్టర్,ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంస పత్రం అందుకున్న రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ సిఐ చంద్రబాబు నాయుడు ,ఎస్ఐ ధనుంజయ




**కర్నూలు నంది పత్రిక....**రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ సిఐ చంద్రబాబు నాయుడు ,ఎస్ఐ ధనుంజయ సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ సిరి ఎస్పీ విక్రాంత్ పటేల్ చేతుల మీదుగా ఉత్తమ పోలీసు అధికారిగా ప్రశంస పత్రం అందుకున్నారు. రూరల్ సర్కిల్ సిఐ విధులు నిర్వహిస్తూ అసాధారణమైన కేసులు చేదించి , విధి నిర్వహణలో ఆయనకున్న ఆయనకున్న నిబద్ధతకు, శాంతి భద్రతల పరిరక్షణకు, బాధితులకు సత్వర న్యాయం చూపిన సేవలకు రిపబ్లిక్ డే నందు వివిధ శాఖల్లో ఉత్తమ ఉద్యోగులుగా పనిచేసే ఉద్యోగులను ప్రశంసిస్తూ అందించే కార్యక్రమంలో రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, ఎస్ఐ ధనుంజయ ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం అందుకున్న సిఐ చంద్రబాబు నాయుడు కి ఉలిందకొండ ఎస్సై ధనుంజయ మరియు పోలీస్ సిబ్బంది పలువురు ప్రజా సంఘాల నాయకులు పలువురు అభినందనలు తెలిపారు.

## కొత్తూరు సుబ్బరాయునిలో ఉమ్మడి జిల్లాల విజిలెన్స్ ఎస్పి ప్రత్యేక పూజలు..!

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**ఎస్.కొత్తూరు.నంది పత్రిక:** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామాల్లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధిలో "ఉమ్మడి జిల్లాల విజిలెన్స్ ఎస్పి చౌడేశ్వరి" మాఘ మాసం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు స్వామివారి కంకణ ధారణ, శాలువాలు, శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కవిష్కరించిన : యామ గురప్ప

### సొంత నిధులతో క్రీడా టీషర్ట పంపిణీ చేసిన మాజీ జడ్పీటీసీ యామగురప్ప



**శిరివెళ్ళ (నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఇశ్రాత్ బేగం అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా , ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి యామగురప్ప ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశానికి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా యామగురప్ప మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. భారతదేశం స్వతంత్ర దేశంగా రాజ్యాంగాన్ని స్వీకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను అమలు చేస్తున్న రోజే గణతంత్ర దినోత్సవమని తెలిపారు.రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు కల్పించడంతో పాటు బాధ్యతలను కూడా గుర్తు చేస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ , దేశభక్తి , సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు , ప్రసంగాలు , సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు.విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో యామగురప్ప తన సొంత నిధులతో పాఠశాల విద్యార్థులకు క్రీడా టీషర్టను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పట్ల విద్యార్థులు , ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో మండల ఉపాధ్యక్షులు కొండబోయిన బాల చంద్రుడు , సల్లా గోపాల్ , ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు , గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నిత్యాన్నదాన పథకానికి కూరగాయలు విరాళం



**మహానంది, జనవరి 26 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు కూరగాయలు విరాళంగా అందజేసినట్లు ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఈవో మాట్లాడుతూ.. కర్నూలు మార్కెట్ యార్డ్ హోల్సేల్ కూరగాయల వ్యాపారులు మధు, గిరి, ప్రసాద్ లు సుమారు 1500 వందల కేజీల కూరగాయలను అందజేసినట్లు తెలిపారు.ప్రతినెల కూరగాయలను వారు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. నిత్యాన్నదాన పథకానికి దాతలు సంపూర్ణ సహకారాలు అందించాలని కోరారు.

## శ్రీశైలం దేవస్థానం ప్రదర్శించిన శకటానికి రెండవ బహుమతి




**శ్రీశైలం జనవరి 26 (నంది పత్రిక)** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరేడ్ మైదానంలో జరిగిన 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో దేవస్థానం ధర్మపథ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకట ప్రదర్శనకు రెండవ బహుమతి లభించింది. దేవస్థానం భక్తులకు అందిస్తున్న ఆయా సౌకర్యాలు ముఖ్యంగా మనమిత్ర గవర్నెన్స్ ద్వారా దర్శనం, ఆర్జిత సేవలు, ప్రసాదాల టికెట్ల అందజేత మరియు దేవస్థానం ఆన్ లైన్ నందు అందుబాటులో ఉంచబడిన టికెట్ల వివరాలు, క్షేత్రపరిధిలో ఏర్పాటు చేసిన ఆన్ లైన్ నమోదు సహాయ కేంద్రాలు మొదలైన వాటి ఇతి వృత్తంతో ఈ శకటం రూపొందించబడింది. అదేవిధంగా భక్తులకు కల్పిస్తున్న డార్మిటరీ వసతి సదుపాయం, నిత్యకళారాధన, శివసేవకుల స్వచ్ఛందసేవ మొదలైన వివరాలను కూడా ఈ శకటంపై పొందుపరచడం జరిగింది.



## వైసీపీ సచివాలయాల, అనుబంధ సంఘాల కమిటీలు

**బనగానపల్లె జనవరి 26నందిపత్రిక**వైఎస్సార్సీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సోమవారం సచివాలయాల కమిటీ,అనుబంధ సంఘాల కమిటీ లు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో పట్టణ సచివాలయాల కమిటీ ల సమావేశాన్ని పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు అబ్దుల్ ఫైజ్ ,రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి అత్తర్ జాహీద్ హుస్సేన్ ,జిల్లా వైఎస్సార్సీపీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డిలు నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన సచివాలయాల కమిటీ,అనుబంధ సంఘాల కమిటీ లను ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఐదు సచివాలయాల కమిటీ , అనుబంధ సంఘాల కమిటీ లు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కోసం సచివాలయ అనుబంధ సంఘాలు పనిచేయాలని సూచించారు. కార్యక్రమం లో వైఎస్సార్సీపీ నాయకులు,బూత్ కమిటీ కన్వీనర్లు,సభ్యులు,పట్టణ అనుబంధ సంఘాల కన్వీనర్లు,సభ్యులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నీ ఫైనల్ విజేతలకు బహుమతులు



**బనగానపల్లె జనవరి 26నందిపత్రిక** సంక్రాంతి పండుగ సందర్భంగా జెన్ స్పోర్ట్స్ మరియు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోనీ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ 2026 గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ సోమవారం జరిగింది.ఫైనల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి హాజరై ఫైనల్ లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు, జెర్సీలు మరియు ట్రోఫీలు అంద ేశారు. కార్యక్రమంలో బనగానపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ కాట్రేడ్డి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.



# సరిలేరు...నీకెవ్వరు





## మనసున్న నాయకుడు..
## టీడీపీ మారుతీ నాయుడు
## అన్ని వర్గాల వారికి ఆపదలో అభయహస్తం
## సేవా కార్యక్రమంలో ఆయనను మించిన వారే లేరు
## లోకేష్ ను ఆదర్శంగా తీసుకున్న యువ నాయకుడు మారుతి నాయుడు
## 3000 మంది పదో తరగతి విద్యార్థులకుకి పరీక్ష కిట్లు పంపిణీ
## మారుతీ నాయుడు సేవలపై ప్రజలు ప్రశంసలు

**ఆదోని ప్రతినిధి, జనవరి 26, నంది న్యూస్:** సేవలో ఆయనకు సరిలేరు,ఎవరు సాటి రారు ఇంకెవరు. తండ్రి కాంట్రాక్టర్ అయినా తనయుడు రాజకీయాల్లో దూసుకుపోతున్నాడు. అటు తండ్రికి రాజకీయ అనుభవం లేదు అయినా రాజకీయాల్లో కుమారుడు తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించాడు. స్వయాన మేనమామ అయినా రాజకీయ చాణక్యుడు, రాజకీయ కురువృద్ధుడు,పార్టీ పుట్టినప్పుడు నుండి ఒకే పార్టీలో ఉన్న నాయకుడు ఆయన ఎవరో కాదు మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు అడుగుజాడల్లో నడుస్తున్న స్వయాన మేనల్లుడే ఈ మారుతి నాయుడు. సమాజంలో అందరిలో ఎందరో ఉన్న సహాయ గుణం మాత్రం కొందరిలోనే ఉంటుందని మారుతి నాయుడు నిరూపిస్తున్నారు. ఆదోని నియోజకవర్గం లో అన్ని వర్గాల వారు ఏ సమస్య పైన వచ్చినా కూడా తనదైన శైలిలో స్పందిస్తూ తనకు తోచిన సాయం అందిస్తూ ముందుకు సాగుతున్నారు. మనసున్న నాయకుడు మారుతి నాయుడుగా ప్రజల్లో పేరు పొందారు. ఎవరైనా ఆపదలో ఉన్నామంటే చాలు అర నిమిషం కూడా వెనకాడకుండా వెంటనే తనకు తోచిన సాయం అందిస్తూ వారికి భరోసాగా నిలుస్తున్న ఈ యువ నాయకుడి సేవలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. ఉన్నవారికి సేవ చేయాలనే గుణం ఉన్నప్పుడే ప్రజలందరికీ ఇలాంటి నాయకుడు సేవ చేస్తాడని రాజకీయ విశ్లేషకులు కూడా ప్రశంసిస్తున్నారు. మంత్రి నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని ఈ యువ నాయకుడు కూడా ఆదోనిలో తనదైన శైలిలో సేవా కార్యక్రమంలో ముందుకు పోతున్నారు. ఇటు మామ మీనాక్షి నాయుడు రాజకీయ అనుభవాన్ని అణువణువు అనుసరిస్తూ ఆయన అడుగుజాడల్లోనే ముందుకు సాగుతున్నారు. అప్పట్లో కూడా మామ గెలుపు కోసం అల్లుడు విస్తృతంగా పర్యటనలు చేశారు. ఇదే తరణం లో మరో ముందడుగు వేసి నారా లోకేష్ పుట్టినరోజు పురస్కరించుకొని ఇప్పటికే మెగా రక్తదాన శిబిరం నిర్వహించి రాష్ట్రంలోనే" ఔరా మారుతి నాయుడు" అనిపించారు. ఆదోని నియోజకవర్గం లో ఉన్న దాదాపు 3,000 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయంలో ఉపయోగపడే పరీక్ష కిట్టును ఈరోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందరికీ మారుతి నాయుడు చేతుల మీదుగా అందించడం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉచిత కిట్లు పంపిణీలో భాగంగా మారుతి నాయుడు పట్టణంలోని 26 వార్డు,బోయగేరి లో, మండల పరిధిలోని దొడ్డనకేరి గ్రామంలో అదేవిధంగా అన్ని పాఠశాలలో ఉన్న తరగతి విద్యార్థులకు ఆయన పరీక్షా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మారుతి నాయుడు మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకులు మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తాము ఇలాంటి సేవలు చేయడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయితే వారి తల్లిదండ్రులు కూడా ఎంతో గర్వంగా ఉంటారని తెలిపారు. నాణ్యమైన విద్య అందించేందుకే మా మంత్రి నారా లోకేష్ అనుక్షణం విద్యార్థుల అభ్యున్నత కోసం కృషి చేస్తున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిమ్మప్ప, వెంకటేష్ చౌదరి, కురువ మల్లికార్జున, సర్పంచ్ పార్వతమ్మ , ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ లు మరియు విద్యార్థి, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# షాకిచ్చిన ట్రావెల్స్...
# షేక్ చేసిన సీఐ....!



**ఆదోని ప్రతినిధి, జనవరి 27,నంది న్యూస్:** మంత్రాలయంలో మహిళా భక్తులకు ఎదురైన చేదు అనుభవాన్ని పోలీసులు తమ చాకచక్యంతో మధుర జ్ఞాపకంగా మార్చారు. బెంగళూరు నుంచి వచ్చిన చైత్ర, శ్వేత అనే భక్తులు తాము బుక్ చేసుకున్న బస్సు సమయం కంటే ముందే వెళ్ళిపోవడంతో ఇబ్బంది పడుతూ మంత్రాలయం పోలీసులను ఆశ్రయించారు. సీఐ రామాంజులు గారు తక్షణమే స్పందించి, అప్పటికే బళ్లారి దాటిన ట్రావెల్స్ నిర్వాహకులను గట్టిగా హెచ్చరించారు. దీంతో దారికి వచ్చిన ట్రావెల్స్ యాజమాన్యం టికెట్ డబ్బులు వెనక్కి ఇవ్వడమే కాకుండా, పోలీసులు స్వయంగా మరో బస్సులో వారికి టికెట్లు బుక్ చేయించి పంపించారు. ఆపదలో అండగా నిలిచిన సీఐ రామాంజులు, ఎస్సై మల్లికార్జునల మానవత్వంపై మహిళా భక్తులు ప్రశంసల జల్లు కురిపించారు.

## శిరివెళ్ల గ్రామపంచాయతీలో ఘనంగా 77 వ గణతంత్ర వేడుకలు



**శిరివెళ్ల జనవరి 26 :** మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ భవనంలో 77వ గణతంత్ర వేడుకలు సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర ఆధ్వర్యంలో ఈఓ అశ్విన్ కుమార్ ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు మహాత్మ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈవో అశ్విన్ కుమార్ భారత రాజ్యాంగం యొక్క గొప్పదనం పౌరులకు కల్పించిన హక్కులు రక్షణ కవచాలు స్వేచ్ఛ సమానత్వం స్వాతంత్రం సౌభ్రతత్వం గురించి వివరించారు. లక్కాకుల చంద్ర మాట్లాడుతూ సమాజంలోని వెనుకబడిన కులాలు సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం కలిగించేందుకు భారత రాజ్యాంగం ఎంతగానో దోహదపడుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను స్వేచ్ఛను సద్వినియోగం చేసుకొని సమాజంలో వెనుకబడి ఉన్న ప్రతి ఒక్కరు అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**శ్రీశైలం జనవరి 26 (నంది పత్రిక)** దేవస్థానంలో 77వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలనా కార్యాలయ భవనం ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతిపూజ జరిపించబడింది. తరువాత జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటానికి పుష్పమాల అర్పించబడింది. అనంతరం దేవస్థానం రక్షణ సిబ్బంది మరియు దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, హోమ్‌గార్డ్స్ సిబ్బంది పతాక వందనం చేశారు. ఆ తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి వారు శ్రీ యం. శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండావందనాన్ని చేశారు. అనంతరం జాతీయగీతం ఆలాపించబడింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు ప్రసంగిస్తూ గత సంవత్సరకాలములో దేవస్థానం సాధించిన ప్రగతిని వివరించారు. తమ ప్రసంగంలో వారు శ్రీశైలమహాక్షేత్ర అభివృద్ధికి దేవస్థానం పలు చర్యలు చేపట్టిందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించడం, భక్తులకు సౌకర్యాలకల్పన, క్షేత్రాభివృద్ధికి అనే త్రిముఖ వ్యూహంతో దేవస్థానం ముందుకెళ్ళడం



జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నీ ప్రముఖ దేవాలయములలో మౌలిక సదుపాయముల కల్పన,భక్తులకు ఇబ్బంది లేని దర్శనము, త్రాగు నీరు,మెరుగైన పారిశుద్ధ్యం, నాణ్యమైన ప్రసాదముల పంపిణీ మొదలగు అంశాలపై భక్తుల నుండి ఫీడ్‌బ్యాక్‌ను ×ఎ=ూ పద్ధతి ద్వారా సేకరించి భక్తుల సంతృప్తి స్థాయిని అంచనా వేయడం జరుగుతోందన్నారు. మరోపక్క భక్తులకు అన్ని సేవలూ ఆన్లైన్ లో అందుబాటులో ఉంచడం ద్వారా వారి సమయం వృథా కాకుండా అవసరమైన అన్ని సేవలను పొందుటకు గాను "మనమిత్ర" అనే వాట్సాప్ గవర్నెన్స్ సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందన్నారు. జప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా దేవస్థానంలో దర్శనం మరియు ఆర్జితసేవాటికెట్లు మనమిత్ర వాట్సప్ ద్వారా అందుబాటులో ఉంచబడ్డాయని, శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం మరియు అన్నీ ఆర్జితసేవాటికెట్లను ఈ మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశాన్ని కల్పించామని పేర్కొన్నారు. దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా కూడా ఆన్‌లైన్ విధానంలో కూడా వీటిని పొందేవీలును కల్పించామని తెలిపారు. ఈ నెల 23వ తేదీన దేవస్థానం దత్తత దేవాలయమైన కొలనుభారతి ఆలయంలో వసంత పంచమి మహోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. కాగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా గౌరవ ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు వారు మాట్లాడుతూ రోజురోజుకు క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. భక్తుల రద్దీకనుగుణంగా ఆయా సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా సామాన్య భక్తులకు సౌకర్యాల కల్పన పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబరచడం జరుగుతోందన్నారు. క్షేత్రంలో మరింతగా మౌలికసదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. కాగా ఈ గణతంత్ర దినోత్సవంలో లిక్షితాశ్రీ నృత్యకళా నిలయం, నందికొట్కూరు వారిచే దేశభక్తిగేయాలకు నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కార్యక్రమం చివరలో కళాకారిణి కుమారి లిక్షితాశ్రీని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి వారు సత్కరించారు.





## భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'గూగుల్' ప్రత్యేక డూడుల్

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రముఖ సెర్చింజన్ 'గూగుల్' భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సాధించిన విజయాలను సూచించేలా డూడుల్‌ను రూపొందించి శుభాకాంక్షలు తెలిపింది. రంగురంగుల్లో రూపొందించిన ఈ డూడుల్ అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రతిబంబిస్తోంది.

గగన్‌యాన్, చంద్రయాన్ వంటి ఇస్రో మిషన్లను అందులో చూడవచ్చు.గూగుల్ రూపొందించిన డూడుల్‌లో అంతరిక్షం, గ్రహాలు, కక్ష, ఉపగ్రహ నమూనాలు ఉన్నాయి. వాటన్నింటినీ త్రివర్ణ పతాకంలోని రంగులతో రూపొందించింది. 'ఎల్' అక్షరాన్ని ఆకాశమే హద్దుగా నింగిలోకి దూసుకెళుతున్న రాకెట్‌గా తీర్చిదిద్దింది.

ఈ డూడుల్ శాస్త్ర సాంకేతిక రంగంలో మన శాస్త్రవేత్తల విజయాన్ని ప్రతిబింబిస్తోంది.

## ఆళ్లగడ్డ పట్టణంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 26 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక డి.ఎస్.పి కార్యాలయంలో డీఎస్పీకే ప్రమోద్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనము సమర్పించారు సిఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గణతంత్ర వేడుకల కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి. గౌరవ వందనం సమర్పించారు. గణతంత్ర దినోత్సవ గురించి వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్ బేగం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ యుగంధర్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు పట్టణ ఎస్ఐ నగీన సిబ్బంది పాల్గొన్నారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు. ఆళ్లగడ్డ రూరల్ సిఐ కార్యాలయములో రూరల్ సీఐ బీవీ రమణ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనము సమర్పించారు . రూరల్ ఎస్సై వరప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై వరప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు . పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .



## దేశ ఐక్యత, సమగ్రతకు అందరూ కృషి చేయాలి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ



**బద్వేల్ జనవరి 26 నంది పత్రిక )**బద్వేల్ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుప్రజ మాట్లాడుతూ, పరాయి పాలన నుంచి ఎంతో మంది త్యాగధనుల పోరాటాల ఫలితంగా భారతదేశం స్వాతంత్ర్యం సాధించిందని అన్నారు. పటిష్టమైన రాజ్యాంగ రూపకల్పన ద్వారా ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన రోజు 1950 జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. ప్రతి పౌరుడు "నా దేశం నా బాధ్యత" అనే భావనతో దేశాన్ని రక్షించుకోవాలని, దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించుకుని సమానత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు సెట్టం ప్రతాప్, చిన్నీ సుబ్బారావు, శివశంకర్, కుప్పయ్య, నాగరాజు, హుస్సేనమ్మ, వెంకటసుబ్బయ్య, బొమ్మన ప్రతుషా పాల్గొన్నారు. అలాగే అధికారులు, సిబ్బంది, బీజేపీ నాయకులు రామసుబ్బారెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## తిరుమల లడ్డూ కల్తీ ఆరోపణలు అసత్యమే పోరుమామిళ్లలో డీసీ గోవింద రెడ్డి ప్రత్యేక పూజలు

### సీబీఐ సిట్ దర్యాప్తు తర్వాత 101 టెంకాయలు కొట్టి భక్తి ప్రకటన





**పోరుమామిళ్ల, జనవరి 26 (నంది పత్రిక)**తిరుమల లడ్డూలో ఎలాంటి కల్తీ లేదని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ సిట్ దర్యాప్తులో స్పష్టంగా తేలిన నేపథ్యంలో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల టౌన్‌లోని కలియుగ ప్రత్యక్ష దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 101 టెంకాయలు కొట్టి తన భక్తిని, హిందూ ధర్మం పట్ల గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమల లడ్డూకు కల్తీ నెయ్యి, జంతు కొవ్వు, ఫిష్ ఆయిల్ వాడినట్లు గతంలో చేసిన దుష్ప్రచారాలు పూర్తిగా అసత్యమని స్పష్టమైందన్నారు. దేవుడి పవిత్ర ప్రసాదాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడకూడదని, భక్తుల విశ్వాసం ఎప్పటికీ అజేయమని, సత్యం ఎల్లప్పుడూ నిలిచిపోతుందని ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. హిందూ ధర్మం రాజకీయ ఆటబొమ్మ కాదని, పవిత్ర ప్రసాదంపై అసత్య ప్రచారం చేసినవారిపై ప్రజల తీర్పు తప్పనిసరిగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. భక్తుల విశ్వాసం, సంప్రదాయాల గౌరవం, ధర్మం, న్యాయం, సత్యం విలువలను మరోసారి గుర్తు చేసిన కార్యక్రమంగా ఇది నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం భాష, రాజశేఖర్, కాశినాయన మండలం పార్టీ మండల అధ్యక్షుడు హనుమంత రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్, ఉపసర్పంచ్ రుద్రవరం ప్రసాద్, ఎంపీటీసీలు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఈశ్వరమ్మ, తులసి సురేష్, చిత్తగిరి ప్రణీత్ రెడ్డి, బైరెడ్డి జగదీశ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మహబూబ్ పీర, చెన్నా రాయుడు, గురప్ప, పెసల గణేష్, శివ, జగన్మోహన్ ఆచారి, బాలుడు, సూర్య ప్రసాద్, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, పిచ్చయ్య, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులురెడ్డి, సుబ్బారావు, పీరయ్య, సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అత్యుత్తమ అవార్డు అందుకున్న సన్నిధి మీన శశిధర్.



**శిరివెళ్ల (మహబూబ్నగర్):-** మండల పరిధిలోని కోటపాడు గ్రామ వాస్తవ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సమాఖ్య ప్రతినిధి కోటపాడు గ్రూప్ దేవాలయాల ప్రధాన అర్చకులు శ్రీ పి శ్రీనివాసచార్యులు గారి కూతురు సన్నిధి మీన శశిధర్ గారి ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. సన్నిధి మీన శశిధర్ సేవలను కొనియాడుతూ మెమెంటును జ్ఞాపికను ప్రశంసా పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సన్నిధి శశిధర్ గారు మహబూబ్నగర్ జిల్లా కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తూ సన్నిధి మీన గారు మరిన్ని ఉత్తమ అవార్డులు అందుకొని అత్యుత్తమ సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ పలువురు ఆశీర్వదిస్తూ అభినందనలు తెలియజేశారు.

## రంగాపురం పాఠశాలకు లక్ష రూపాయల విలువైన వస్తువులు అందజేత

**కేసముద్రం, జనవరి 26(నంది పత్రిక):**77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంపియుపిఎస్ రంగాపురం పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు లక్ష రూపాయల విలువైన వస్తువులను దాతలు బహుకరించారు. రంగాపురం గ్రామానికి చెందిన కందునూరి మహేష్, వెంకటేష్ పాఠశాలలో చదివే విద్యార్థులకు రూ.15వేల విలువైన క్రీడా దుస్తులు, అంకుష్ అలీ 15 వేల రూపాయల విలువైన బ్యాగులు, రావుల యాకయ్య పాఠశాలకు పదివేల రూపాయల విలువైన బీరువా, మధ్యాహ్న భోజనానికి 3వేలతో ప్లేట్లు, 5వేలతో అంగన్వాడి కేంద్రానికి కుర్చీలు, కేసముద్రం గ్రామానికి చెందిన బోగోజు వేణుగోపాల చారి రూ.15వేల విలువైన జాతీయ నాయకుల ఫోటోలు, మాలోతు శ్రీనివాస్ 5వేల రూపాయలతో టై, బెల్టులు, ధారావత్ హరియా 5వేల రూపాయల విలువైన కుర్చీలు, జాటోత్ వీరన్న రెండువేల విలువైన వస్తువులు పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడం మన బాధ్యత అని, గ్రామంలోని ప్రజలందరూ తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య దొరుకుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను ఆదుకోవడం అభినందనీయమని, గ్రామంలోని తల్లిదండ్రులందరూ ప్రభుత్వ పాఠశాలపై నమ్మకముంచి విద్యార్థులందరినీ పాఠశాలలో చేర్పించాలని, తద్వారా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని కోరారు. అంతకుముందు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కందునూరి భారతమ్మ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందునూరి భారతమ్మ, ఉపసర్పంచ్ జనార్ధన్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు రవి, రమేష్, షాహిదా బేగం, సరిత, ఓమ సంతోష్ , కృష్ణమూర్తి, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సేవలకు సత్కారం





**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 26:** శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో విశేషంగా సేవలందించి నందుకు గాను బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి గనియా జిల్లా ఎస్ పీ సునీల్ షోరాణ్, చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

**వెలుగోడు ఏవో స్వాతికి ప్రశంసా పత్రం** వ్యవసాయ రంగంలో విశిష్టమైన సేవలందించి నందుకుగాను వెలుగోడు మండల వ్యవసాయ అధికారి స్వాతికి ప్రశంస పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్ చేతుల మీదుగా వ్యవసాయ అధికారి స్వాతి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ విషయంలో సిబ్బందితోపాటు అధికారులు అభినందనలు తెలియజేశారు

## బిఆర్ఎస్ మండల కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కేసముద్రం, జనవరి 26(నంది పత్రిక):**77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం కేసముద్రం బిఆర్ఎస్ మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితమే నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయువులను ఆస్వాదిస్తూ 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, అలాంటి మహనీయులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. ఆ మహానుభావుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా కేసముద్రం మండల ప్రజలకు బిఆర్ఎస్ తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సట్ల వెంకన్న, మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మండల నాయకులు కొమ్ము రాహుల్, నల్లారి కిరణ్, బిర్రు వెంకన్న, తార్ సింగ్, కాంపాటి మహేందర్, గాజగోని వీరన్న, శంకర్ నాయక్, పాయిరాల శరత్, సట్ల శ్రీను, వంగాల అశోక్, రావుల వినయ్, మాసాడి శ్రీను, పందుల సంజీవ, బుర్ర కుమార్, సాయి, బానోత్ వెంకన్న, కన్నెబోయిన శ్రీను, వెంకటేశ్వర్లు, గొట్టం లక్ష్మీనారాయణ, సుభాష్, కాడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కల్వల ప్రాథమిక పాఠశాలలో రిపబ్లిక్ వేడుకలు.





**కేసముద్రం, జనవరి 26(నంది పత్రిక):**కల్వల ప్రాథమిక పాఠశాలలో సోమవారం రిపబ్లిక్ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, సామాజిక, ప్రజాస్వామ్య ఫలాలు రాజ్యాంగం కల్పించిందని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి హక్కులు పొంది, భాధ్యతలు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. నేటి బాలలే రేపటి పౌరులు కావునా విద్యార్థులు బాగా చదువుకొని, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని, తద్వారా దేశానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. రిపబ్లిక్ దినోత్సవం సంధర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి26 భారతదేశ చరిత్రలో గొప్ప శుభదినమని చెప్పుకోవచ్చు. భారత దేశ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడినవి. బలమైన రాజ్యాంగ వ్యవస్థను ఏర్పాటు చేసుకొనుట ద్వారా న్యాయస్థానాలను, చట్టాలను పౌరులందరికీ వర్తింప జేయుటకు, రాజ్యము నిర్దేశించిన హక్కులు, చట్టాలు భారతీయులందరికీ వర్తిస్తాయన్నారు. పిల్లలందరూ బాగా చదివి రాజ్యాంగ నియమాలు పాటిస్తూ, ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు గోపి, స్వరూప, కృష్ణ, శ్రీదేవి, హరిక్రిష్ణ, మోహనకృష్ణ, షెయనాబి, అనూష తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రగుంట్లలో మీూ లెక్చరర్‌కు బెస్ట్ కమాండేషన్ అవార్డు



**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల శ్రీ గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాల, ఎర్రగుంట్లలో మీూ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న ఐ. విక్టర్ వినోద్ కుమార్ గారు ప్రతిష్టాత్మకమైన బెస్ట్ కమాండేషన్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును నంద్యాల జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బి. శంకర్ నాయక్ గారు మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా గారి చేతుల మీదుగా స్వీకరించారు. తమ వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావం మరియు విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేసినందుకు ఆయన సేవలను జిల్లా కలెక్టర్ గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఎర్రగుంట్ల +ు=వీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మీూ గ్రూప్ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతకు కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసులు, లెక్చరర్లు బాలచంద్రుడు, అంజయ్య చౌదరి, గోవింద స్వామి నాయక్, బాలరాజు, బాలచింతలయ్య, అలాగే నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవము





**బనగానపల్లె జనవరి 26 నంది పత్రిక** 77వ గణతంత్ర దినోత్సవమును బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగ పాఠశాలలో,ప్రభుత్వ కార్యాలయాలలో, రాజకీయ పార్టీల కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ప్రతిమ జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేయగా, తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ నారాయణరెడ్డి, పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు, గ్రామీణ తాగునీటి శాఖ కార్యాలయ ఆవరణలో డి ఈ మధుసూదన్, పంచాయతీరాజ్ శాఖ కార్యాలయ ఆవరణలో డి ఈ, నాగ శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురావేయగా, పట్టణంలోని కొండపేట పాఠశాలలో పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు టంగుటూరి సీనయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు.

**జెండాను ఎగురవేసిన రాజకీయ నాయకులు** బిజెపి కార్యాలయ ఆవరణలో బిజెపి మాజీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. సిపిఐ కార్యాలయ ఆవరణలో సుబ్బారెడ్డి మండల కార్యదర్శి శివయ్య జాతీయ జెండాను ఎగురవేసి జెండాకు వందనం చేశారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

# మనసు పెద్దది... సేవ ఇంకా గొప్పది

### చింతల ముని స్వామి దేవాలయానికి మారుతి నాయుడు భారీ విరాళం



**ఆదోని ప్రతినిధి,జనవరి 27, నంది న్యూస్** : అందరికీ ఆదర్శం ఆ యువ కిరణం, మనసు పెద్దది ఆయన చేసే సేవలు మాత్రం చాలా గొప్పవి ఆయన మరెవరో కాదు యువ టీడీపీ నాయకులు మారుతీ నాయుడు. సోమవారం ఉదయం మండల పరిధిలోని దొడ్డనకేరి గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ చింతల మునిస్వామి దేవాలయ నిర్మాణానికి ఏకంగా ఆయన తన సేవా భావాన్ని మరోసారి నిరూపించుకొని దాదాపుగా 20వేల ఇటుకలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హనుమేష్ యాదవ్, రమేష్ యాదవ్ లు మాట్లాడుతూ విరాళాలు అందించిన వాటి విలువ దాదాపుగా 2 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. మారుతి నాయుడు చేసిన సేవకు గ్రామస్తులు ఆయనను ప్రశంసించారు. ఇంత చిన్న వయసులో అంత పెద్ద మనసు మారుతి నాయుడుకి దేవుడు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామాల పట్ల ఆయన చూపుతున్న ఈ ప్రేమానురాగాలు ఎప్పటికి కూడా ఇలాగే ఉండాలని వారు కోరారు.

## శ్రీ చైతన్య కేటు బ్రాంచ్ లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



**కర్నూలు నంది పత్రిక......** శ్రీ చైతన్య స్కూల్ కేటు బ్రాంచ్ నందు ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. నృత్య కార్యక్రమాలు చేపట్టారు.చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్,ఆర్ ఐ సీతారామిరెడ్డి, ఉపాధ్యాయులు సౌజన్య ,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాలాయపల్లె పాఠశాల లో ఘనంగా గణతంత్ర వేడుకలు





**కాశినాయన జనవరి 26 (నంది పత్రిక ):** కాశినాయన మండలం లోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల,బాలాయపల్లె నందు సోమవారం హెచ్.ఎం పల్లా దస్తగిరి బాబు ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హెచ్ఎం పల్లా దస్తగిరి బాబు జెండాను ఎగురవేసి విద్యార్థులు బాల్యం నుంచే దేశం పట్ల, రాజ్యాంగం పట్ల గౌరవం భావం పెంపొందించుకోవాలన్నారు. ఆ తర్వాత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఖాసీం వల్లి మాట్లాడుతూ... విద్యార్థులు రాజ్యాంగం నిర్దేశించిన హక్కులను తెలుసుకోవాలని హక్కులతో పాటు బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించినప్పుడే సమాజం పురోభివృద్ధిలో ఉంటుందని చెప్పారు. తర్వాత హెచ్ఎం పల్లా దస్తగిరి బాబు ఆటల పోటీలలో విజేతలైనటువంటి విద్యార్థులకు బహుమతులు, స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుశీలమ్మ, సుధామణి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాలలో ప్రగతిపథంలో ఉంచేందుకు అందరూ పునరంకితమవ్వాలి





## ఏలూరు జిల్లాలో అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ సంబరాలు జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 26 నంది పత్రిక :** జిల్లాను అన్ని రంగాలలో ప్రగతిపథంలో ఉంచేందుకు అందరూ పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలుచేసి, స్వరాజ్య యజ్ఞంలో తమ ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను మననం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంక్షేమంతోపాటు, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు గా ప్రభుత్వం సుపరిపాలన చేస్తోందన్నారు. స్వర్ణాంధ్రప2047 విజన్ కార్యాచరణకు ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా జిల్లాలోని 71 వేల 876 బంగారు కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు 5 వేల 519 మార్గదర్శకులను గుర్తించామన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా 1, 60, 968 రైతులకు 213. 31 కోట్ల రూపాయలు పిఎం కిసాన్, అన్నదాతా సుఖీభవ ఆర్థిక సహాయం అందించామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 52 కిసాన్ డ్రోన్లు, 4. 8 లక్షల విలువైన యంత్ర పరికరాలను 915 మంది రైతులకు 2. 89 కోట్ల రాయితీపై అందించామన్నారు. ఖరీఫ్ లో 46 వేల 995 మంది రైతులనుండి 4. 15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 920 కోట్ల రూపాయలకు పైగా రైతుల కాతలకు 24 గంటలలోగా జమచేశామన్నారు. జిల్లాలో పిఎంఎఫ్ఎంఈ పథకంలో 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించామన్నారు. జిల్లాలో కోకో పంట నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు 2000 ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేశామన్నారు. గోకులం పథకంలో 752 షెల్టర్లు నిర్మిస్తున్నాము. తమ్మిలేరు పై బలివే గ్రామం వద్ద 18. 30 కోట్ల రూపాయలతో చెక్ డాం - కం డబుల్ లైన్ బ్రిడ్జ నిర్మించామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ లో కుడి ప్రధాన కాలువ పనులు 92. 79 శాతం పూర్తి అయ్యాయన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 446 టిఎంసి ల గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్ళించామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి త్వరితగతిన అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 258 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టామన్నారు. మెగా 22ఏ భూ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ఇంతవరకు 1399 కేసులు పరిష్కరించి 219. 56 ఎకరాల భూములను 22ఏ జాబితా నుండి తొలగించామన్నారు. మీ భూమి- మీ హక్కు కార్యక్రమం ద్వారా సవరించిన భూమి వివరాలతో క్యు ఆర్ చోడ్, రాజముద్రతతో జిల్లాలోని 77వ్ వేల 500 మంది రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన కింద జిల్లాలో 6 వేల 503 మంది వినియోగదారులు 19 మెగా వాట్స్ సోలార్ పానెల్స్ ఏర్పాటుచేసుకోవడంతో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలోని 83 వేల 233 మంది నిరుపేదలకు 1516 కోట్ల రూపాయలతో గృహాలు మంజూరు చేశామని, వీటిలో 45 వేల 737 గృహాలు పూర్తిచేశామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజల ఇంటివద్దకు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో లక్షా 4 వేల 203 విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని, కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామన్నారు. వికసిత భరత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ కింద 92 లక్షల 14 వేలా పనిదినాలు కల్పించి 258 కోట్ల 25 లక్షల రూపాయలు వేతనాలుగా చెల్లించామన్నారు. 2 లక్షల 59 వేలా 151 మందికి 113. 68 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. 11 వేల 749 స్వయం సహాయక సంఘాలకు 1043. 27 కోట్ల రూపాయలు రుణాలుగా అందించామన్నారు. గిరిజన గ్రామాలలో అమలుచేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు గాను కేంద్ర ప్రభుత్వం నుండి "ధర్టీ ఆబగా జనాభాగీదారి అభియాన్" అవార్డును సాధించామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి నిధులు 7. 94 కోట్ల రూపాయలతో 81 పనులు




చేపడుతున్నామన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా ఇటీవల వైజాగ్ లో జరిగిన పార్టనర్షిప్ సమ్మిట్ జిల్లాలో 679. 39 లక్షల రూపాయలతో చేపట్టనున్న పరిశ్రమలకు సంబంధించి పారిశ్రామికవేత్తలతో ఎంఓయూ చేసుకున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 57 జాబ్ మేళాలు నిర్వహించి 4182 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమం ద్వారా జిల్లాలోని 84 గిరిజన గ్రామాలల్లో 18 కోట్ల 80 లక్షల రూపాయలతో 460 మౌలిక సదుపాయాల పనులు చేపడుతున్నామన్నారు. జిల్లాలో మావోయిస్టుల కదలికలపై గట్టి నిఘా ఉంచి 15 మంది మావోయిస్టుల అరెస్ట్ చేశామని, డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ నేరస్తులను పట్టుకున్నామన్నారు. దీనితో ఏలూరు జిల్లా పోలీసులకు దేశంలోనే గుర్తింపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ , జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ గాయత్రి, సెట్ వెల్ సిఇఓ కె. ప్రభాకరరావు, డిఎస్ డివో అజీజ్, వివిధ శాఖల అధికారులు, కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు

## ఉద్యానశాఖ అధికారిణి కళ్యాణికి గణతంత్ర పురస్కారం

## కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం ప్రదానం




**ప్యాపిలి,జనవరి 26.** జిల్లా కేంద్రంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉద్యానశాఖ అధికారి (హార్టికల్చర్ ఆఫీసర్) శ్రీమతి కళ్యాణి జిల్లా స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గాను ఆమెకు ఈ గౌరవం దక్కింది.జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం, వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అవార్డులను ప్రదానం చేశారు. ఇందులో భాగంగా జిల్లా ఉద్యానవన శాఖలో విధులు నిర్వహిస్తున్న కళ్యాణిని వేదికపైకి ఆహ్వానించి, సత్కరించి ప్రశంసా పత్రం (అప్రెసియేషన్ సర్టిఫికెట్) మరియు జ్ఞాపికను అందజేశారు.

**రైతులకు చేరువగా సేవలు..** జిల్లాలో ఉద్యాన పంటల సాగును విస్తరించడంలోనూ, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడంలోనూ కళ్యాణి చేసిన కృషిని అధికారులు కొనియాడారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన రైతులకు చేర్చడంలో ఆమె చూపిన చొరవను కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అవార్డు స్వీకరించిన అనంతరం కళ్యాణి మాట్లాడుతూ.. ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని, జిల్లా ఉన్నతాధికారుల సహకారం మరియు క్షేత్రస్థాయి సిబ్బంది కృషితోనే ఇది సాధ్యమైందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర జిల్లా అధికారులు, ఉద్యానశాఖ సిబ్బంది మరియు రైతులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తమ ఎంపీడీఓగా శ్రీనివాసరావు

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం




**ప్యాపిలి, జనవరి 26.** నంద్యాల జిల్లాలో అత్యంత వైభవంగా జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు జిల్లా యంత్రాంగం పురస్కారాలను అందజేసింది. ఇందులో భాగంగా ఎంపీడీఓ శ్రీనివాసరావు ( ప్యాపిలి ) 'ఉత్తమ ఎంపీడీఓ' గా ఎంపికయ్యారు.జిల్లా కేంద్రంలో జరిగిన ఈ వేడుకల్లో నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, గ్రామీణాభివృద్ధిలోనూ ఎంపీడీఓ శ్రీనివాసరావు చూపిన చొరవను, నిబద్ధతను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా శ్రీనివాసరావుకు ప్రశంసా పత్రం (అప్రెసియేషన్ సర్టిఫికెట్) మరియు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు రావడం పట్ల ఎంపీడీఓ శ్రీనివాసరావు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇది తనపై మరింత బాధ్యతను పెంచిందని, తన సిబ్బంది సహకారంతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, మరియు తోటి ఉద్యోగులు పాల్గొని శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





**కర్నూలు, నంది పత్రిక....** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి...కెజిబివి కృష్ణగిరి, అతిన ఇంగ్లీష్ మీడియం స్కూల్, గవర్నమెంట్ గర్ల్ హై స్కూల్, బి క్యాంప్, మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ , విద్య నగర్, కరాటే స్కూల్ చెందిన విద్యార్థిని, విద్యార్థులు చూపరులను ఆకట్టుకునే విధంగా దేశ భక్తి గీతాలు, జానపద గేయాలకు ప్రదర్శనలు నిర్వహించారు. మరి ముఖ్యంగా మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ , విద్య నగర్ వారు 600 మంది విద్యార్థులతో ప్రదర్శించిన వందేమాతరం నృత్య ప్రదర్శన ప్రత్యేకముగా నిలిచి చూపరులను మరింత ఆకట్టుకున్నాయి... సంబంధిత ప్రదర్శన చేసిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.. అనంతరం ప్రదర్శన నిర్వహించిన విద్యార్థిని, విద్యార్థులకు కలెక్టర్, ఎస్పీ వారి చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం



**అమరాపురం నంది పత్రిక న్యూస్ జనవరి 26:** మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయం నందు సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ మరియు సీఈఓ మంజునాథ్ నేతృత్వంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై బోలో భారత్ మాతాకీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరాయి పాలన నుంచి ఎంతోమంది త్యాగధనుల పోరాటాల ఫలితంగా భారతదేశ స్వాతంత్రం సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు కె రత్నమ్మ నరసింహమూర్తి, సింగల్ విండో డైరెక్టర్ దాదు, డీలర్ సంఘం అధ్యక్షుడు బంగారుపాళ్యం తిప్పేస్వామి మరియు సిబ్బంది రాకేష్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి.

### లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్.

**కేసముద్రం, జనవరి 26(నంది పత్రిక):** దేశ స్వాతంత్ర్యం, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేసముద్రం లయన్స్ భవన్లో క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి సమాజ అభివృద్ధికి పాటుపడాలన్నారు. యువత దేశ భవిష్యత్తని, చదువుతో పాటు సేవా భావనను అలవర్చుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య రంగాల్లో లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని చెప్పారు. సామాజిక సమానత్వం, ఐక్యతతోనే భారతదేశం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు జాతీయ పతాకానికి గౌరవం ఇవ్వడంతో పాటు దేశ సంపదను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని కోరారు. సమాజ సేవలో ముందుండే వ్యక్తులను ప్రోత్సహించడమే లక్ష్యమని వెల్లడిస్తూ దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కటకం చంద్రశేఖర్, కోశాధికారి రాపోలు శ్రీనివాస్, పాస్ట్ జడ్పీ యర్నం శ్రీరాములు, పరాంకుశం శ్రీహరి, లక్కాకుల సత్యనారాయణ, చింతనూరి సతీష్, చింత కరుణాకర్, రుద్ర శ్రీకాంత్, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సట్ల శివభరత్, మారం సమ్మిరెడ్డి, మడిపెద్ది వెంకటేష్, కొమ్ము నాగరాజు, చెవుల కుమారస్వామి, కొడకండ్ల ప్రభాకర్ పాల్గొన్నారు.




## ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు.



**కేసముద్రం, జనవరి 26(నంది పత్రిక):** సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, కేసముద్రం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, అల్లం నాగేశ్వరరావు, గుగులోత్ వీరు నాయక్, చిలువేరు సమ్మయ్య గౌడ్, జెడ్ పి ఎస్ హెచ్ హైస్కూల్ హెడ్మాస్టర్ బందెల రాజుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణ, నల్ల కిరణ్, తరాల వీరేష్ యాదవ్, తరాల సుధాకర్, ఓలం చంద్రుడు, భీమా నాయక్, కన్నెబోయిన శ్రీను, పురుషోత్తం, సుభాష్, మహమ్మద్ రఫీ, అల్లం గణేష్, అయూబ్ ఖాన్, రాజేష్, ప్రభురాణి, బానోత్ బాలు, బానోత్ దేవేందర్, వాంకుడోత్ రాము, విజేందర్ రెడ్డి, బ్రాహ్మణపెల్లి హరినాథ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ.



**కేసముద్రం, జనవరి 26(నంది పత్రిక):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో మువన్నెల జెండా రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి.వివేక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ క్రాంతి, పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కిరణ్, వ్యవసాయ మార్కెట్ లో చైర్మన్ గంట సంజీవరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో వెంకన్న, మండల సాధికారత సమైక్య (ఐకెపి) భవనం ఎదుట ఏపిఎం క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశానికి దాదాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి రావడంతో బడుగు బలహీన వర్గాలకు అవకాశాలతో పాటు సమానత్వ భావన కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## ప్రజా సంకల్పయాత్ర చేస్తున్న బండ్ల గణేష్ కు సంఘీభావం తెలియజేసిన.....

### ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప



**కర్నూలు నంది పత్రిక.....** హైదరాబాద్ నుండి తిరుమలకు ప్రజా సంకల్ప పాదయాత్ర చేస్తున్న బండ్ల గణేష్ కు సోమవారం నన్నూరు దగ్గర కలిసి సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరిచంద్రప్ప మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపిన తర్వాత ఆయనకు ఆరోగ్యం బాగుండాలని త్వరగా జైలు నుంచి విడుదల కావాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కోరుకోవడం చంద్రబాబుకు మంచి జరిగితే మొక్కు తీర్చుకుంటానని చెప్పి ఇప్పుడు ప్రజా సంకల్ప యాత్ర చేస్తున్న బండ్ల గణేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామరాజు వెంకటేష్ సుగాలెక్కులు పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుండాల నాయక్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల మురళి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ పై అవహన

**కుప్పం, జనవరి 26** శాంతిపురం లో ఉన్న గ్రేస్ మేరియా చారిటబుల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు వారు పోలీస్ వారి సహకారంతో హెల్మెట్ పైన అవగాహన గణతంత్రం వేడుకల కార్యక్రమం అయితే ఫ్లాష్ మొబ్ ద్వారా తుమ్మిసి రోడ్ దగ్గర జరిపించారు .. ఈ కార్యక్రమం లో రాళ్ళ బుడుగురు నరేష్ సహకారం తో జరిపించారు .. ఇంకా పైన హెల్మెట్స్ లేకపోతే కఠినంగా ఫైన్ విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ట్రస్టీ ఆరోగ్య రాజ్ , జేసు మేరీ , గొల్లపల్లి, దొంకుమనుపల్లి ట్యూషన్ పిల్లోల ఆధ్వర్యం లో ఘనంగా జరిపారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com